STV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 346 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 3 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



# ప్రాణహిత పూర్తి చేస్తాం

## ఉచిత విద్యుత్ అంటే, ఆరోగ్యశ్రీ అన్నా.. వైఎస్సే

- ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి
- వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సిఎం రేవంత్
- సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందజేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 2 :** రైతులకు ఉచితవిద్యుత్ అందించాలన్న సంకల్పంతో దానిని అమలుచేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తు లోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సంద ర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.

మిగతా 2 లో



## రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

- కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు

2



## జీపీవోలకు గుడ్‌న్యూస్

- 5న 5వేలమందికి నియామకపు పత్రాలు
- సీఎం చేతుల మీదుగా పంపిణీ
- సీఎస్ కే రామకృష్ణరావు

2

## గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా
# ఆంధ్రప్రదేశ్

- నదుల అనుసంధానంతో రవాణా సులభతరం
- రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినళ్ల అభివృద్ధి
- బల్క్ నుంచి కంటైనర్ కార్గోగా మారాలి
- ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం



**విశాఖపట్నం :** ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటినుంచో కోరుతున్నానని, గంగా నుంచి కావేరీ వరకు నదులను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్‌లో ఏర్పాటు- చేసిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. ఈసందర్భంగా

మిగతా 5 లో

## అమరావతిలో కీలక నిర్మాణాలు
# త్వరగా పూర్తి

- నగరం ఆకర్షణీయంగా కనిపించేలా నిర్మాణాలు
- 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశంలో చంద్రబాబు

05

# బీఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం



- పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్
- హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్
- అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన

**నంబర్ వన్- హైదరాబాద్ :** బిఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన

మిగతా 3 లో

## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ?

- అనుచరులతో చర్చిస్తున్న కవిత
- నేడు మీడియా ముందుకు వచ్చే అవకాశం

## ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా సీబీఐకి నో

- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం




.. వివరాలు 2లో

## ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ

## ఉద్యోగ సంఘాలతో మంత్రుల చర్చలు

- ఆందోళన వాయిదా వేసుకున్న ఉద్యోగులు



02



# రైతుల నుంచి ఉల్లిని కొనుగోలు చేయాలి

## మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి డిమాండ్

**నంబర్ వన్- వైఎస్ఆర్ కడప :** చంద్రబాబు పాలనలో రైతులు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు- ధర లభించకపోవడంతో కూలి ఖర్చులు కూడా రావడం లేదని, ప్రభుత్వమే రైతుల వద్ద నుంచి ఉల్లి కొనుగోలు చేయాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కోరారు. మంగళవారం వేంపల్లె మండలం తాళ్లపల్లెలో బైపిరెడ్డి, జయరామిరెడ్డి అనే రైతులు

మిగతా 5 లో

## వైఎస్‌కు జగన్ నివాళి

- వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు

5

# వారం రోజుల్లో యూరియా

- రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ
- 5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి
- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు



.. వివరాలు 2లో

## డెడ్‌లైన్స్ పని చేయవు

- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



.. వివరాలు 4లో



# రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

## కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

# వామన్‌రావు దంపతుల హత్య

## దర్యాప్తు చేపట్టిన సీబీఐ

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన న్యాయవాదులు గట్టు వామన్‌రావు, నాగమణి దంపతుల హత్య కేసులో దర్యాప్తు బాధ్యతలను సీబీఐ చేపట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 120బీ, 341, 302, 34 సెక్షన్ల కింద సీబీఐ కేసు నమోదుచేసింది. నిందితులుగా వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్ పేర్లను చేర్చింది. 2021, ఫిబ్రవరి 17న పెద్దపల్లి సమీపంలో వామనరావు దంపతులు హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై నమోదైన కేసును సీబీఐకి బదిలీ చేయాలంటూ వామన్‌రావు తండ్రి గట్టు– కిషన్‌రావు సుప్రీం కోర్టులో పిషన్ దాఖలు చేశారు. గత నెల 12న పిటిషనర్‌కు అనుకూలంగా తీర్పు వెలువరించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసును సీబీఐకి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీబీఐ కేసు నమోదుచేసింది. ఈ హత్య కేసులో కిషన్ రావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదయింది. అయితే ఈ కేసు దర్యాప్తును చేపట్టి తుది నివేదిక దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆగస్టు 12న ఆదేశించింది. దీంతో ఇప్పటికే రామగిరి పీఎస్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను అదే సెక్షన్ల కింద మంథని మండలం గుంజపడుగుకు చెందిన వెల్ది వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్‌లపై రీరిజిస్టర్ చేసి విచారణ చేపడుతున్నాం' అని సీబీఐ పేర్కొంది. కేసు దర్యాప్తు అధికారిగా ఇన్స్‌పెక్టర్ విపిన్ గహలోత్ వ్యవహరించనున్నారు.

# ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ

## తెలంగాణ ప్రభుత్వం సిఫారసు

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిఫారసు చేసింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు– ఎన్‌డీఎస్ఏ గుర్తించిందని.. ప్రణాళిక, డిజైన్, నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. అందుకే ఈ అంశంపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ– కూడా విచారణ జరిపి లోపాలను గుర్తించిందని తెలిపింది. ఎన్‌డీఎస్ఏ నివేదికపై అసెంబ్లీలో చర్చించామని లేఖలో ప్రభుత్వం ప్రస్తావించింది. మరోవైపు రాష్ట్రానికి సీబీఐ రాకుండా గతంలో ఉన్న ఆదేశాలను సడలిస్తూ జీవో విడుదల చేసింది. సీబీఐ విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తామని ప్రభుత్వం పేర్కొంది.

# ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా సీబీఐకి నో

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం




**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావుపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్ల విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

# వారం రోజుల్లో యూరియా

మొదటి పేజీ తరువాయి

సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు–ందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు–వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్‌కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు– మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఇటీ–వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు–వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను



పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు– మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

# జీపీవోలకు గుడ్‌న్యూస్

## 5న నియామకపు పత్రాలు.. సీఎం చేతుల మీదుగా పంపిణీ



**సీఎస్ కే రామకృష్ణరావు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** నూతనంగా నియమితులైన 5వేల మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్‌లోని హైటెక్స్‌లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఎండిని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్‌ను ఆదేశించారు. టెలికా÷–ఫరెన్స్‌లో రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తల్లినిలా దూషిస్తారని అనుకోలేదు

## రాహుల్ తదితరుల వ్యాఖ్యలపై మోడీ ఆవేదన

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో కొంతమంది ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోదీ భావోద్వేగానికి లోనయ్యారు. చనిపోయిన తన తల్లిని కాంగ్రెస్–ఆర్జేడీ ఈ విధంగా దూషిస్తారని ఊహించలేదని అన్నారు. ఈ అవమానం తన తల్లికి మాత్రమే కాదు. బీహార్ తల్లులు, కుమార్తెలకు కూడా అవమానమని వ్యాఖ్యానించారు. మంగళవారం బీహార్ రాజ్య జీవిక నిధి సాఖ్ సహకారి సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా చేసిన ప్రసంగంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ సుమారు 20 లక్షల మంది మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొన్నాళ్ల క్రితం బీహార్‌లో ఆర్జేడీ–కాంగ్రెస్ రాజకీయ కార్యక్రమంలో కొందరు నేతలు తన తల్లి హీరాబెన్‌ను అవమానకరంగా దూషించారని ప్రస్తావించారు. రాజకీయ వేదికలపై చనిపోయిన తన తల్లిని లాగడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

# ఉచిత విద్యుత్ అంటే.. ఆరోగ్యశ్రీ అన్నా.. వైఎస్సే

మొదటి పేజీ తరువాయి

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు– సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్–కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆనాడు 'వరి వేసుకుంటే ఉరి'



అన్నారు. కానీ మేము 'వరి వేసుకోండి, మేమే కొంటాం' అని చెప్పి బోనస్ కూడా ఇస్తున్నాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవసరమైనంత యూరియాను కేటాయించలేదని ఆరోపించిన రేవంత్ రెడ్డి, దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలి. దీనిపై మంత్రులు శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క దృష్టి సారించి, ప్రభుత్వ పరంగా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, నేను ఇప్పుడు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గురించి మాట్లాడను. కానీ వైఎస్సార్ కలలుగన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్టును ఆయన ఆలోచన ప్రకారమే నిర్మించి తీరుతాం. దాన్ని గత పాలకులు మార్చారు, మేము దాన్ని సరిదిద్దుతాం అని హామీ ఇచ్చారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్కమంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.



# ఉద్యోగ సంఘాలతో మంత్రుల చర్చలు

- ఆందోళన వాయిదా వేసుకున్న ఉద్యోగులు

హైదరాబాద్, సెప్టెంబర్ 2: సచివాలయంలో ఉద్యోగ సంఘాల జేఏసీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు చర్చించారు. ఈనెల 8న విధివిధానాలు ఖరారు చేసి, త్వరలో హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ హామీ ఇచ్చింది. టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రివర్గ ఉప సంఘం తెలిపింది. పెండింగ్ బిల్లుల విడుదల, నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు హామీ లభించింది. విజిలెన్స్, ఏసీబీ కేసులతో రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కేబినెట్ సబ్ కమిటీ అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈనెల 8 నుంచి 19 వరకు చేపట్టనున్న జిల్లా బస్సు యాత్ర, 12న ఛలో హైదరాబాద్ వాయిదా వేస్తున్నట్టు ఉద్యోగ సంఘాల ఐకాస తెలిపింది.

# బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్

- బీఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం
- హరీష్, సంతోష్‌పై విమర్శలతో పార్టీ సీరియస్
- అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన



**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు– తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమె వ్యాఖ్యలపై కెసిఆర్ చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె సొంత కుంపటి పెట్టుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇకపోతే నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటానని కూడా వ్యాఖ్యానించడంతో ఆమె అన్నింటికీ సిద్ధమయ్యారని తెలుస్తోంది.

## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా?

### అనుచరులతో చర్చిస్తున్న కవిత

### నేడు మీడియా ముందుకు?

**హైదరాబాద్,సెప్టెంబర్ 2:** బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవితను సస్పెంచ్ చేయడంతో ఆమె ఎమ్మెల్సీ పదవితో పాటు, పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసే యోచనలో మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని భావిస్తున్నట్లు– సమాచారం అందుతోంది. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని భావిస్తున్నారని అనుయాయులు అంటున్నారు. త్వరలో కవిత కొత్త పార్టీని ప్రకటిస్తారని కూడా ఆమె అనుచరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మీడియా ముందుకు వస్తారని.. మీడియా ముఖంగానే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని ఆమె అనుచరులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో కవిత ప్రవర్తనా తీరు పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉందంటూ బీఆర్ఎస్ అధిష్టానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు– ప్రకటించింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధిష్టానం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే, తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో కవిత.. తన ముఖ్య అనుచరులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. ఎమ్మెల్సీ పదవిపై బీఆర్ఎస్ ఫిర్యాదు చేయక ముందే ఆ పదవికి కూడా రాజీనామా చేయాలని కవిత భావిస్తున్నారు. ఈ విధంగా బీఆర్ఎస్ పార్టీతో పూర్తిగా తెగదెంపులు చేసుకోవాలనే యోచనలో కవిత ఉన్నారని ఆమె అనుచరులు చెబుతున్నారు. లిక్కర్ స్కామ్ కేసులో జైలు నుంచి బయటకు వచ్చినప్పటి నుంచి పార్టీ లైన్ దాటి అడుగులు వేస్తూ వస్తున్న కల్వకుంట్ల కవిత.. త్వరలోనే కొత్త పార్టీ పెట్టాలని నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ఇప్పటికే జాగృతిని బలోపేతం చేస్తూ వచ్చిన కవిత.. అదే పేరుతో గానీ.. మరో పేరుతో గానీ కొత్త పార్టీ పెట్టాలని భావిస్తున్నారట. కొత్త పార్టీ ఏర్పాటుకు సంబంధించి సన్నాహాలు కూడా ప్రారంభించారని సమాచారం. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ ప్రకటన రావడంతో.. కొత్త పార్టీ వ్యవహారంలో కవిత మరింత స్పీడ్ పెంచనున్నట్లు తెలుస్తోంది. బుధవారం మీడియా సమావేశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.




# కుటుంబం కన్నా పార్టీయే ముఖ్యం

### కెసిఆర్ నిర్ణయంతో మరోమారు స్పష్టం

### కవిత వెనక ఎవరో ఉన్నారన్న అనుమానం

### బిఆర్ఎస్ మహిళా నేతలు సత్యవతి, గొంగడి సునీత

హైదరాబాద్, సెప్టెంబర్ 2: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సస్పెన్షన్ వేటు వేయడంపై ఆ పార్టీలోని సీనియర్ నేతలు సత్యవతి రాథోడ్, గొంగిడి సునీత స్వాగతించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ.. మూడు నెలలుగా కవిత చేస్తున్న ఆరోపణలపై తమ పార్టీ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తమ పార్టీ నాయకుడు తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశారు. ఆయన నిర్ణయానికి తాము మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కవితను సస్పెండ్ చేయడంతో మహిళలు ఎక్కువగా సంతోషిస్తున్నారని పేర్కొన్నారు. కవిత తీరు బీఆర్ఎస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని చెప్పారు. సోమవారం కవిత చేసిన వ్యాఖలతో కేసీఆర్ చాలా బాధపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టాన్ని నివారించడం కోసం కార్యకర్తలకు మనో ధైర్యం ఇవ్వడం కోసం కవితని సస్పెండ్ చేశారని వివరించారు. పార్టీకి నష్టం చేస్తే సొంత కుటుంబ సభ్యులపైన కూడా చర్యలు తీసుకుంటానని కేసీఆర్ గతంలో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ గుర్తు చేశారు. కోట్ల మంది పార్టీ కార్యకర్తల కంటే పేగు బంధం ఎక్కువ కాదంటూ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తాము ఎన్నిసార్లు చెప్పినా కవిత.. తన వైఖరిని మాత్రం మార్చుకోలేదన్నారు. పార్టీ కంటే ఎవరు పెద్ద కాదని చెప్పారు. కవిత వ్యాఖ్యలు.. పార్టీ నేతలను మనోవేదనకు గురిచేశాయని చెప్పారు. కవిత వెనుక ఎవరో ఉండి మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా సందేహం వ్యక్తం చేశారు. తమ నాయకుడి బిడ్డగా కవితంటే తమకు గౌరవం ఉందన్నారు. కానీ ఆమెకు దక్కిన గౌరవాన్ని కాపాడుకో లేక పోయిందని విచారం వ్యక్తం చేశారు. పార్టీ ఉంటే ఎంత పోతే అనడం ఏంటంటూ కవితను ఈ సందర్భంగా ఆమె సూటిగా ప్రశ్నించారు. మరి నువ్వు ఉంటే ఏంటి? పోతే ఏంటి? అంటూ కవితకు సత్యవతి రాథోడ్ చురకలంటించారు. బిఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తానంటే తానే వద్దనట్లు– కవిత చెప్పారని.. అలాంటి ఆమె మీద కేసీఆర్‌కు ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత తనకు తానే గొయ్యి తీసుకుందని గొంగిడి సునీత స్పష్టం చేశారు. కేసీఆర్‌ను గౌరవించినట్లే కవితను సైతం తెలంగాణ సమాజం గౌరవించిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఉంది కాబట్టే కవితకు ఎంపీగా, ఎమ్మెల్సీగా పోటీ–చేసేందుకు బి ఫాం ఇచ్చారన్నారు. అది మరిచి పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో అడుగు పెట్టీ– చూడండంటూ కవితకు గొంగడి సునీత సవాల్ విసిరారు. నిన్ను నిలదీసేందుకు సిద్ధంగా ప్రజలు ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నీకు నచ్చక పోవచ్చు.. కానీ తెలంగాణ సమాజం మాత్రం బీఆర్ఎస్ పార్టీని కోరుకుంటు–దని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన వారిలో మీరు ఒకరిగా మిగలాలంటే తాము చేసేది ఏమిలేదని కవితకు గొంగడి సునీత సూచించారు. బీఆర్ఎస్ పార్టీలోని సీనియర్ నేతలు హరీష్ రావు, సంతోష్‌లపై కవిత చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయన్నారు. ఈ పార్టీని నమ్ముకుని ఎంతో మంది ఉన్నారని చెప్పారు. అలాంటి పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటే బాధేసిందన్నారు. పేగు బంధం కంటే పార్టీ బంధం గొప్పదని కేసీఆర్ నిర్ణయించారని తెలిపారు. కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని స్పష్టం చేశారు. కార్యకర్తల నిర్ణయం మేరకే కవిత సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టినందు వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు– వివరించారు. కవిత వ్యాఖ్యలు వెనుక కాంగ్రెస్ పార్టీ ఉందని ఆయన కుండ బద్దలు కొట్టారు. కల్వకుంట్ల కుటుంబాన్ని చీల్చాలని కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నిందని ఆరోపించారు. ప్రాంతీయ పార్టీలను చీల్చి వారి కుటు–ంబాలలో చిచ్చు పెట్టడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అంటూ అభివర్ణించారు. కర్ణాటక, తమిళనాడులో సైతం కాంగ్రెస్ పార్టీ ఇదే చేసిందని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ పార్టీ మాటలకు కవిత లొంగిపోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# కాళేశ్వరం కూలింది.. బీఆర్ఎస్ కుప్పకూలింది

### మూడు పిల్లర్లు కూలితే.. ఇప్పుడు పార్టీ మూడు ముక్కలు

### సీబీఐకి ఆధారాలు ఇచ్చి రేవంత్ నిజాయితీ చాటాలి

### బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్య



**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఅరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పు కొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో.. తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు. ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి ఆనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీశ్‌రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారని, వారిద్దరూ అవినీతి అనకొండలు అని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను బలిపశువును చేశారని అన్నారు. అంటే హరీశ్‌రావు, సంతోష్ అవినీతిలో కేసీఆర్‌కు పాత్ర ఉందనే అర్థం. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి.. అవినీతిపరులకు శిక్ష పడాలి. అవినీతిలో అధికారులు, కాంట్రాక్టర్లు ఎవరున్నా వారిని శిక్షించాలని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ఇరువురు తెలంగాణ ఆస్తులు కొల్లగొట్టారని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేక మంది యువత, ఉద్యోగులు, ప్రజలు తెలంగాణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని, కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతిపరులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను బలిపశువును చేసారని కవిత అంటు–న్నారు, అంటే హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి కేసీఆర్‌కు తెలుసా అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అవినీతిలో అధికారులు, కాంట్రాక్టులు ఎవరున్నా వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# బీసీ బిల్లుకు అడుగడుగునా బీజేపీ అడ్డంకులు

### రాహుల్ ప్రధాని కావాలన్నది వైఎస్ కోరిక

### వైఎస్ వర్ధంతి సందర్భంగా టీపీసీసీ నివాళి



హైదరాబాద్, సెప్టెంబర్ 2 : గవర్నర్‌ను కలిసేందుకు బీఆర్ఎస్ నేతలు వచ్చారు కానీ.. బీజేపీ ముఖం చాటేసిందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై సోమవారం గవర్నర్ వద్దకు అఖిలపక్షం వెళ్లిందని అన్నారు. ఈ సందర్భంగా గాంధీ భవన్‌లో మహేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బిసి ఓట్లతో గెలిచిన నాయకులు ఎందుకు స్పందించట్లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 3 చట్టాలు తెచ్చినా బిజెపి అడ్డుపడుతోందని మండిపడ్డారు. బిసి నాయకులమని, బిసి బిడ్డలం అని చెప్పుకునే అర్హత ఎక్కడిదని నిలదీశారు. మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం రాష్ట్ర ప్రజల సొత్తు దోచుకుంటుందని, ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ కు శిక్షపడిందని విమర్శలు గుప్పించారు. ఘోష్ కమిషన్ నివేదికపై తదుపరి చర్యల నిర్ణయం బిజెపిపై ఉందని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎమ్మెల్సీ కవిత భాగస్వామిగా ఉన్నారని తెలియ జేశారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలని కెసిఆర్ ను కవిత ఎప్పుడైనా అడిగారా? అని, కవితకు ఈ రోజు కనబడుతున్న అవినీతి ఆ రోజు ఎందుకు కనబడలేదని మహేష్ గౌడ్ అని ప్రశ్నించారు. పంపకాల్లో తేడా జరిగి ఉండవచ్చని.. అవినీతి జరిగింది వాస్తవమని, వాటాల్లో తేడా తప్ప.. ప్రజా సొమ్ము దుర్వినియోగం జరిగిందనేది వాస్తవం అని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరకాల కోరిక అని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. వైఎస్ఆర్ తన కోరిక తీరకుండానే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నేడు వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి మహేష్ కుమార్ గౌడ్ సహా మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ సీనియర్ నేతలు నివాళులు అర్పించారు. టీ–పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... 'రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని వైఎస్ రాజశేఖరరెడ్డి చిరకాల కోరిక. ఆ కోరిక తీరకుండానే ఆయన వెళ్లిపోయారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రతి పౌరుడు రాజశేఖరరెడ్డిని చిరస్మరణీయంగా గుర్తుంచుకుంటారు. రైతే ద్యేయంగా పాలన చేసినటు–వంటి గొప్ప వ్యక్తిఆ ఆయన. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ప్రతి కార్యకర్త వైఎస్ఆర్‌ను గుర్తుంచుకుంటారు' అని చెప్పారు. కేవీపీ రామచంద్రరావు, దానం నాగేందర్ మహానేత వైఎస్ఆర్ సేవలను గుర్తుచేసుకున్నారు. వైస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ, కుమారుడు వైఎస్ జగన్, కోడలు వైఎస్ భారతిలు నివాళులు అర్పించారు. మత పెద్దలు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా వైసీపీ నేతలు మహానేతను స్మరించుకున్నారు.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు అత్యావశ్యకం

### మీడియాతో ప్రొఫెసర్ కోదండరామ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికలు.. దేశ ప్రయాణం ఏ దిశలో సాగాలో నిర్దేశించే ఎన్నికలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. రాజ్యాంగ నిపుణుడైన సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరమన్నారు. కొందరి ఆధిపత్యం అడ్డుకోవాలంటే ఆయన గెలవాలని కోదండ అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కోదండరామ్ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరరక్షణ దేశ ప్రయోజనాలను జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాపాడతారు. ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు కోదండరామ్ అన్నారు. ఆధిపత్యం, అధికారం కోసం మాత్రమే ఆలోచిస్తున్న కొందరికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను రక్షించడం కోసం పార్టీలకు అతీతకంగా ముందుకొచ్చి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. న్యాయ కోవిదులు, యూనివర్సిటీల మాజీ వీసీలు, రాజ్యాంగబద్ధ సంస్థల మాజీ ఛైర్మన్‌లు, సీనియర్ జర్నలిస్ట్‌లు, రచయితలు, సామాజిక కార్యకర్తలు, సినీ ప్రముఖులు, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తులు సుదర్శన్ రెడ్డికి మద్దతుగా సంతకాల చేశారని చెప్పారు. అర్బన్ నక్సలైట్ అంశంపై కోదండరామ్ మాట్లాడుతూ.. అర్బన్ నక్సలైట్ అంటే అర్థం ఏంటో నాకు ఇప్పటికీ అర్థం కాలేదు. అర్బన్ ఏరియాలో పని చేసినంత మాత్రాన నక్సలైట్ ముద్ర వేయడం ఏంటి?ప్రజాస్వమ్య పరిరక్షణ కోసం పనిచేస్తే ఆ ముద్ర వేసేస్తారా?సామాజిక అభివృద్ధి, వికాసం పట్ల ఈ ముద్ర వేసేవారికి వ్యతిరేకత ఉందని అనుకోవాలి. అణచివేసే ప్రయత్నం చేస్తున్నారంటేనే.. ప్రజాస్వామ్యం పట్ల వ్యతిరేకత ఉందని అర్థం అన్నారు.

## సంపాదకీయం



# షాంఘై సదస్సులో దౌత్య విజయం!

షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియా కోరుకున్నట్లుగానే కనిపిస్తున్నాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్తితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియతిరుగుతూ కనిపించారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓరకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్ర-నష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్డావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఎప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్ని ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్షంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంపదెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్డావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదిక పై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటివేతలు, ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు, కలిసికట్టు- పోరు మానవీయ కోణంలో జరిపే విద్యుక్త ధర్మంగా గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్థిష్ట హెచ్చరికలు చేశారని గుర్తించాలి. ఇకపోతే ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది. ఈ క్రమంలోనే భారత్ మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఒ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చూనిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఒ మరింత కీలక శక్తి కావల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు. ఎస్‌సిఒ నుంచి నాగరికతల పరిరక్షణ వేదిక కూడా ఏర్పాటు కావల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇకపోతే చైనాలోనే జరిగిన ఈ వేదిక ద్వారా ప్రధాని మోడీ చైనా ప్రతిపాదిత బెల్ట్ రోడ్ ఇన్షియేటివ్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం, సమగ్రత, ప్రాదేశికతకు సవాలు విసిరే నిర్మాణాల పరస్పరం విశ్వాసం కోల్పోయే స్థితిక తీసుకువస్తాయని హెచ్చరించారు. ఈ దశలో ఆయన పాక్, చైనాలను కలిపి విమర్శించారు. ప్రధాని మోడీ తమ ప్రసంగంలో భారతదేశ ప్రగతి ప్రస్థానం వివరించారు. రిఫార్మ్ పర్‌ఫాం, ట్రాన్స్‌ఫామ్ ఆర్‌పిటితో కదులుతున్నామని, దీనిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియచేస్తానని వివరించారు. మొత్తంగా ప్రత్యక్షంగా పాకిస్థాన్‌కు, పరోక్షంగా ట్రంప్‌కు షాంఘై సదస్సు ద్వారా భారత్ గట్టి సమాధానం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ఇది మన దౌత్య విజయంగా కూడా చూడాలి. అలాగే మన వ్యవహారాలు ఎలా ఉన్నా కలసి నాడవాలని చైనాకు కూడా సూచించారు. రష్యాతో తమ బంధం విడదీయరానిదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను కలసికట్టుగా ఎదుర్కొనే అవకాశాలను పరోక్షంగా షాంఘై సదస్సు ప్రపంచానిక తెలిపింది. మిగతా దేశాలు కలిసి నడిస్తే నీ పెత్తనం సాగదన్న హెచ్చరికను తెలిపారు. అందుకే ట్రంప్ వ్యతిరేకులు దీనిని అప్పుడే ప్రస్తావిస్తూ రావడం గమనార్హం.

# పరస్పర ప్రయోజనకర ఒప్పందాలకు సిద్ధమే

- ఏ విషయంలోనూ డెడ్‌లైన్స్ పనిచేయవు
- కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూశ్ గోయల్




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 :** పరస్పరం ప్రయోజనకరమైన ఒప్పందాలకు తాము సిద్ధమని భారత వాణిజ్యశాఖ మంత్రి పీయూశ్ గోయల్ అన్నారు. అమెరికాతో వాణిజ్య చర్చల విషయంలో ప్రతిష్టంభన నెలకొన్న తరుణంలో మంత్రి స్పందించారు. డెడ్‌లైన్స్ పనిచేయవని తేల్చిచెప్పారు. డెడ్‌లైన్స్ పెట్టుకొని మేం వాణిజ్య ఒప్పందాలపై ఎన్నడూ చర్చలు జరపబోం. ఇరువర్గాలకు ప్రయోజనం చేకూర్చే వాణిజ్య ఒప్పందం కోసం మేం ఎల్లప్పుడూ చర్చలకు సిద్ధమే అని పరిశ్రమ వర్గాలతో జరిగిన కార్యక్రమంలో గోయల్ వెల్లడించారు. మార్చిలో మొదలైన భారత్-అమెరికా వాణిజ్య చర్చలు.. ఇప్పటివరకు ఐదు దఫాలుగా జరిగాయి. ఇవి జరుగుతుండగానే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ మనపై సుంకాల మోత మోగించారు. దాంతో గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం కలిపి భారత్ ఎగుమతులపై 50శాతం భారం పడుతోంది. ఈ తరుణంలో ఆరవ రౌండ్ చర్చలు ప్రస్తుతానికి వాయిదా పడ్డాయి. మరోపక్క భారత్ యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, గణనీయమైన పురోగతి ఉంది అని మంత్రి చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తుల పై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. ఇదే అగ్రరాజ్యం ఆగ్రహానికి కారణమైంది. మరోవైపు, రష్యా నుంచి న్యూఢిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అమెరికా ఒత్తిళ్ల మధ్య కూడా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలవడం గమనార్హం.



# సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

### పరోక్షంగా అమెరికాసుంకాలపై ఘాటు వ్యాఖ్యలు

### సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. దిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించడానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు- ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో తొలి 'మేకిన్-ఇండియా' మైక్రో ప్రాసెసర్ చిప్‌లను ప్రధాని మోదీకి ఆయన అందించారు. భారత్ తయారుచేసిన విక్రమ్ 32-బిట్ ప్రాసెసర్‌తోపాటు- 4 -టెస్ట్ చిప్స్‌ను అందించారు. ఈ తొలి మైక్రో ప్రాసెసర్ చిప్‌ను ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసిందన్నారు. సెమీ కండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి.. దీనిని ప్రారంభించినట్లు- తెలిపారు. దీంతో కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో ప్రపంచదేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# లండన్ వినాయక నిమజ్జనంలో విషాదం

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాదీల మృతి




**హైదరాబాద్, సెప్టెంబర్ 2 :** లండన్‌లో జరిగిన వినాయక నిమజ్జనం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. నిమజ్జనానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాద్ వాసులు మృతిచెందారు. వినాయక నిమజ్జనానికి వెళ్లి వస్తుండగా రెండు కార్లు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతులను నాదర్‌గుల్‌కు చెందిన తర్రె చైతన్య (23), ఉప్పల్‌కు చెందిన రిషితేజ (21)గా గుర్తించారు. ఈ ఘటనలో మరో ఐదుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు అక్కడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులంతా తెలుగు రాష్ట్రాలకు చెందినవారిగా గుర్తించారు. నాదర్‌గుల్‌కు చెందిన తర్రె ఐలయ్య, మంగమ్మల చిన్నకుమారుడు చైతన్య. బీ-టె-క్ పూర్తిచేసిన ఆయన.. ఉన్నత చదువుల కోసం 8 నెలల క్రితం లండన్ వెళ్లాడు. వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుని 8 మంది స్నేహితులతో రెండు కార్లలో నిమజ్జనానికి బయల్దేరారు. తిరిగి వస్తున్న సమయంలో వీరి కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చైతన్య, రిషితేజ మృతిచెందారు. ఈ ఘటనకు సంబంధించి సోమవారం రాత్రి కుటుంబసభ్యులకు సమాచారం అందింది. వీరి మృతితో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఘటనతో చుట్టుపక్కల వారు కూడా కన్నీరు మున్నీరయ్యారు.

# కొండల్ మెడికల్ కాలేజీకి ఎన్ఎంసి అనుమతులు

**హైదరాబాద్,సెప్టెంబర్ 2:** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో మెడికల్ కాలేజీకి నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసి) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 50 ఎంబిబిఎస్ సీట్లతో కాలేజీకి అనుమతులు ఇస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ ఏడాది నుంచే కొడంగల్ కాలేజీలో ఎంబిబిఎస్ అడ్మిషన్ల పక్రియ ప్రారంభం కానున్నది. కొడంగల్ మెడికల్ కాలేజీకి అనుమతులు వచ్చిన నేపథ్యంలో ఆరోగ్యశాఖ కార్యదర్శి, వైద్య విద్య అధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహా అభినందించారు. జిఒ.33ను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. స్థానికత విషయంలో సమస్య తీరడంతో ఒకటి రెండు రోజుల్లో మొదటి విడత మెడికల్ కౌన్సిలింగ్ ప్రారంభం కానున్నది. ఈ విద్యాసంవత్సరం ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అందుబాటు-లో 4100కుపైగా ఎంబిబిఎస్ సీట్లు- ఉండనున్నాయి.

# అఫ్ఘాన్‌లో మరోమారు భూకంపం

- వరుసగా రెండోసారి కంపనలతో భారీ నష్టం
- సుమారు 1400మందికి పైగా మృత్యువాత



**కాబూల్,సెప్టెంబర్ 2:** ఆఫ్ఘనిస్థాన్‌లో మళ్లీ భూకంపం సంభవించింది. దీంతో 1400 మందికి పైగా మరణించినట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. మంగళవారం సంభవించిన ఈ భూకంప తీవ్రత 5.2 గా నమోదు అయిందని పేర్కొంది. భూకంప కేంద్రాన్ని సైతం గుర్తించినట్లు- తెలిపింది. నంగర్హర్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి ఈశాన్య ప్రాంతంలో 34 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంపం సంభవించిందని వివరించింది. పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంలోని మారుమూల పర్వత ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి 6.0 తీవ్రతతో భూకంప సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 800 మందికి పైగా మరణించారు. ఈ భూకంపం ఘటన చోటు- చేసుకున్న కేవలం రెండు రోజులకే మళ్లీ తాజాగా భూకంపం సంభవించింది. అయితే మంగళవారం సంభవించిన భూకంపం అనంతరం వరుసగా ఐదు ప్రకంపనలు సంభవించాయి. దీంతో మరణాల సంఖ్య భారీగా పెరిగింది. అలాగే వేలాది మంది గాయపడ్డారు. ఆస్తి నష్టం సైతం భారీగా ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆఫ్ఘనిస్థాన్.. ప్రపంచంలోనే అత్యంత పేద దేశాలలో ఒకటి. అలాంటి ఆ దేశాన్ని 2021లో తాలిబన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఆ దేశానికి అంతర్జాతీయ సహాయం అందడం క్రమంగా తగ్గిపోయింది. అంతేకాకుండా.. ఆ దేశాన్ని ప్రకృతి విపత్తులు సైతం చుట్టు-ముడుతున్నాయి.మంగళవారం సంభవించిన భూకంపంపై తాలిబన్ల ప్రధాన ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ.. కునార్ ప్రావిన్స్ ఒక్క ప్రాంతంలోనే 1,411 మంది మరణించారని తెలిపారు. అలాగే దాదాపు 3 వేలకుపైగా ప్రజలు గాయపడ్డారని వివరించారు. ఇక పొరుగునున్న నంగర్హర్‌లో మృతులతోపాటు- గాయపడిన వారు సంఖ్య భారీగా ఉంటు-ందన్నారు. వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయని చెప్పారు.

# గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్




మొదటి పేజీ తరువాయి

ఆయన మారిటైమ్ లాజిస్టిక్స్ అభివృద్ధిపై దేశంలోని వివిధ పోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఏపీ మారిటైమ్ లాజిస్టిక్స్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టు కార్గో హ్యాండ్లింగ్ మౌలిక సదుపాయాల కల్పన, రోడ్- రైలు కనెక్టివిటీలపై సమావేశంలో చర్చించారు. పోర్టుల పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాలు, హింటర్

ల్యాండ్ కనెక్టివిటి, కార్గో రవాణా అంశాల గురించి మాట్లాడారు. రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినళ్ల ఆధునీకరణ, కోల్డ్ చైన్ సదుపాయాలు, షిప్ బిల్డింగ్ మరమ్మతులు, ఎయిర్ కార్గో కనెక్టివిటీ- అంశాలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. మారిటైమ్ లాజిస్టిక్స్‌లో అంతర్జాతీయంగా అనుసరిస్తున్న ప్రమాణాలు, ఏపీలో ఉన్న అవకాశాలు, పెట్టుబడుల గురించి సమావేశంలో ఆయన వివరించారు. ప్రతీ పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్శిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ త్వరలో ఏర్పాటు- చేస్తామని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. విశాఖ, అమరావతి, తిరుపతి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు ఎయిర్ కార్గో రవాణాకు అనుకూలంగా మారుస్తామన్నారు. జీఎస్డీపీలో లాజిస్టిక్స్ రంగం వాటా 3 శాతానికి పెంచుకునే అవకాశం ఉందన్నారు. పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ఇప్పుడు ప్రధానంగా దృష్టి పెట్టామన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ త్వరలోనే స్టీల్ ప్లాంట్ ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. విశాఖ పోర్టు ద్వారా ఇనుప ఖనిజాన్ని తెచ్చుకుంటారు. దానికి అనుబంధంగా టౌన్ షిప్, ఇతర ఆర్థిక కార్యకలాపాలు చేపట్టనున్నట్లు- చెప్పారు. మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం కాకినాడ సెజ్ వంటి ప్రాంతాల్లో మొత్తంగా 10 వేల ఎకరాల భూమి ఈ అవసరాల కోసం వినియోగిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం 90 శాతం కార్గో అంతా బల్క్‌లోనే ఉందని, త్వరలో కంటైనర్ కార్గోగా మారాలని చెప్పారు. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్, రిపైర్లు, కం-టైనర్లు, షిప్ రీసైక్లింగ్ పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. డిజిటల్ లాజిస్టిక్స్, కార్గో ట్రాకింగ్ వంటి సాంకేతికతలు రావాలి, పోర్టులు గ్రీన్ హబ్స్‌గా మారాలని చెప్పారు. ఏపీలో రైల్ లింక్డ్ టెర్మినళ్లు ఏర్పాటు- చేసేందుకు అవకాశం ఉందన్నారు. లాజిస్టిక్స్ కార్పోరేషన్‌ను కూడా ప్రత్యేకంగా ఏపీలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. లాజిస్టిక్స్ పార్కులు, పోర్టులు, అంతర్గత జలరవాణా మార్గాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈస్ట్ కోస్ట్‌లో ఏపీనే అగ్రస్థానంలో ఉందని, దీన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు పాలసీ రూపొందిస్తామని అన్నారు. దీనికి 15-20 మందితో కూడిన సలహా బోర్డును ఏర్పాటు- చేస్తామన్నారు. విశాఖ త్వరలోనే టెక్నాలజీ హబ్ ఆఫ్ ఇండియాగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున డేటా సెంటర్లు ఇక్కడికి వస్తాయని, సీ కేబుల్ ద్వారా ఇతర ప్రపంచం కూడా విశాఖతో అనుసంధానం అవుతుందన్నారు. ప్రపంచ ప్రమాణాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ మారుతుందని అన్నారు. దక్షిణాదిలో ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారుతుంది. భవిష్యత్తులో రోడ్లు, రైలు, సముద్రం, ఎయిర్ లాజిస్టిక్స్ పెరుగుతాయి. రోడ్ల అనుసంధానం జరిగినట్లు- నదులను కూడా కలపాలి. ఇవాళ ఇళ్లపైనే విద్యుదుత్పత్తి చేసుకుంటున్నాం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెరిగేలా అనేక చర్యలు చేపట్టాం. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ పరిధి రోజు రోజుకూ పెరుగుతోంది. డ్రోన్లు, రోబోటిక్స్, ఐవోటీ-, సెన్సార్స్‌ను వాడుకుంటున్నాం. ప్రతిరంగంలోనూ స్పష్టమైన సమాచారం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించాం. వన్ ఫ్యామిలీ.. వన్ ఆంట్రప్రెన్యూర్.. అనేది నా లక్ష్యం అన్నారు. నీటి భద్రత విషయంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఏపీకి 1,053 కి.మీ తీరప్రాంతం ఉంది. ఇది మనకు పెద్ద ఆస్తి. ప్రస్తుతం బల్క్ రూపంలోనే 90శాతం కార్గో రవాణా చేస్తున్నాం. ఎయిర్ కార్గో ద్వారా వేగంగా సరకులు పంపిణీ చేయవచ్చు. రైలు కనెక్టవిటీ-లో ఏపీ చాలా అనుకూలంగా ఉంది. లాజిస్టిక్స్ విషయంలో ఈస్ట్‌కోస్ట్‌లో మనదే అగ్రస్థానం కావాలి. ఇప్పటికే మనకు 6 పోర్టులున్నాయి.. మరికొన్ని పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ

ఉత్పత్తుల ఎగుమతిలోనూ మంచి వృద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివృద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు. సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, మారి-టైమ్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# అమరావతిలో కీలక నిర్మాణాలు త్వరగా పూర్తి

**నగరం ఆకర్షణీయంగా కనిపించేలా నిర్మాణాలు**

**52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశంలో చంద్రబాబు**

**అమరావతి :** రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఏడు అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు-, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ-, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది. అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ- కూడా అమరావతిలో ఏర్పాటు- కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు- చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్దంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు- అధికారులు సీఎంకు వివరించారు. అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్ల పాటు- రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు- అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులతో కార్యాకలాపాలు పెరిగాయని అధికారులు చెప్పగా... ఈ మేరకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్, ఆన్ డ్యూటీ- విధానంలో నియమించుకునేందుకు సీఎం అనుమతిచ్చారు. రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హోటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాజధాని పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రముఖ హోటళ్లకు భూములు కేటాయించామని.. వాటికి అనుబంధంగా కొందరు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారని... అయితే అందుకు భూములు ఇవ్వాలని ప్రతిపాదించాయని చెప్పారు. నిర్మాణాలు ప్రపంచ ప్రమాణాలకు ధీటు-గా ఉండాలని సూచిస్తూ... ముందు కొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మాస్టర్ ఎ÷-లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ పక్రియ చేపట్టనున్నట్టు- అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి... వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా పక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. కృష్ణా నదిలోని ద్వీపాలను అభివృద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, మున్సిపల్, సీఆర్డీఏ, ఏడీసీ సహా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో డిమాండ్‌ను మించి ఎరువులు

**రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు**

**ఇ-క్రాప్ ద్వారా పంటల సాగు వివరాలు నమోదు**

**ఉల్లి నిల్వలను పూర్తిగా కొనుగోలు చేయాలి**

**అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు**

**అమరావతి :** రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. డిమాండ్ కంటే అదనంగానే నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలి పోకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఇ-క్రాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత మేర ఏ పంటలు సాగు అవుతున్నాయి. ఎరువుల వినియోగం ఎంత జరుగుతుందన్న లెక్కలు తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 2.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయ్యిందని.. వాస్తవ డిమాండ్ కంటే అదనంగా నిల్వలు ఉన్నాయని అధికారులు వివరించారు. గతంతో పోలిస్తే ఈసారి 91 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వచ్చినట్టు- తెలిపారు. ఇక డిఏపి 51,700 మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని.. గత ఏడాదితో పోలిస్తే 16 వేల మెట్రిక్ టన్నులు ఇది అదనమని అధికారులు సీఎంకు తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులు కూడా ప్రస్తుత ఏడాదిలో 2.72 లక్షల మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని వివరించారు. గతంతో పోలిస్తే 1.20 లక్షల మెట్రిక్ టన్నులు ఇది అదనమని తెలియచేశారు. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలో ఎరువుల లభ్యత ఇంతగా ఉన్నా.. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని.. ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా యూరియా వినియోగం కూడా లెక్కించాలని అన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు వాటి వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించిన రైతులకు రాయితీలు ఇచ్చే అంశంపై ప్రణాళికలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎవరు ఎంత వినియోగిస్తున్నారనే అంశాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా ఎరువుల వినియోగంపై గణాంకాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 11 ఉద్యాన పంటలకు సంబంధించి సాగు వ్యయానికి తగినట్టే ఆయా పంటలకు కనీస ధర వచ్చేలా చూడాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్ట పోవడానికి వీల్లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. మరోవైపు కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన బోరర్ తెగులు పై తక్షణమే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లో ఉందని...దానిని తక్షణం తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇతర ప్రాంతాలకు తెగులు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. అలాగే తొలగించిన పంటకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్ల పాటు- ట్రాప్ లను ఏర్పాటు- చేసి నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. మరోవైపు ఉల్లి పంట మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిందిగా అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ఉల్లిని స్థానికంగా కమ్యూనిటి హాళ్లను తీసుకుని ఆరబెట్టాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఇప్పటి వరకూ హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లకు సంబంధించి రూ.54 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని .. మరో రూ.59 కోట్లు- చెల్లించాల్సి ఉందని తెలిపారు. అలాగే ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎస్ కె.విజయానంద్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# రైతుల నుంచి ఉల్లిని కొనుగోలు చేయాలి

మొదటి పేజీ తరువాయి

వారి పంట పొలాల్లో సాగు చేసిన ఉల్లి పంటను జగన్ పరిశీలించారు. పంటల సాగుపై రైతులతో మాట్లాడారు. చీనీ, అరటి, నిమ్మతో పాటు- ఆయా పంటలు సాగు చేసిన రైతులందరూ గిట్టు-బాటు- ధర లేక నష్టాలపాలవుతున్నట్లు- జగన్ ముందు వాపోయారు. అనంతరం జగన్ విలేకరులతో మాట్లాడుతూ రైతులకు కూలి ఖర్చులు కూడా రావడం లేదని, రైతులతో ఈ ప్రభుత్వం ఆడుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం ప్రభుత్వం బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. తమ హయాంలో ఏనాడూ ఎరువులను బ్లాక్‌లో అమ్మలేదన్నారు. లింగాల మండలంలోని గంగమ్మకుంటకు సిబిఆర్ రిజర్వాయర్ ఎత్తిపోతల పథకం ద్వారా నీరు నింపడంతో మాజీ సిఎం జగన్ జలహారతి ఇచ్చారు.

## వైఎస్‌కు జగన్ నివాళి



వైఎస్ఆర్ కడప జిల్లా వేంపల్లె మండలం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి నివాళులర్పించారు. రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా జగన్ తన సతీమణి భారతి, తల్లి విజయమ్మతో కలిసి వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తమ తండ్రి వైఎస్ఆర్‌కు నివాళులర్పించేందుకు మూడు రోజుల పర్యటనలో భాగంగా జగన్ పులివెందులకు వచ్చారు. వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన అనంతరం ఇడుపులపాయ నుంచి లింగాలలో గంగమ్మకుంటకు జలహారతి ఇచ్చేందుకు వెళ్లారు. జగన్ ఇడుపులపాయ నుంచి వెళ్లిన తర్వాత పిసిసి అధ్యక్షులు షర్మిల తన తండ్రికి నివాళులర్పించేందుకు తల్లి విజయమ్మ, కుమార్తె అంజలి, కుమారుడు రాజారెడ్డి, కోడలు అట్లూరి ప్రియాతో కలిసి ఘాట్ వద్దకు చేరుకున్నారు. గంటపాటు- అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వైఎస్ఆర్ సమాధికి, వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా షర్మిల విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు వైఎస్ఆర్‌ను గుండెల్లో చిరకాలం పెట్టుకుని ఆరాధిస్తున్నారన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు.

# సుగాలి ప్రీతి కేసు సీబీఐకి అప్పగింత

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలన సృష్టించిన సుగాలి ప్రీతి కేసులో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుగాలి ప్రీతి కేసును సీబీఐకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కర్నూలు జిల్లాలో సంచలనం సృష్టించిన పదోతరగతి విద్యార్థి సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగిస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2017 ఆగస్టు 18న కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ ఆమె మృతదేహం కనిపించింది. వైకాపా హయాంలో ఈ కేసు సీబీఐకి ఇచ్చినా దర్యాప్తు ముందుకు సాగలేదు. ప్రీతి కుటు-ంబానికి న్యాయం చేస్తామని కూటమి నేతల హామీ ఇచ్చారు. ఈనేపథ్యంలో ఈ కేసును మరోసారి సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీబీఐకు లేఖ రాయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు- తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ కేసుపై దృష్టి పెట్టిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సిఐడి అధికారులతో మాట్లాడి కేసు దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపక్షంలో ఉండగా కూడా సుగాలి ప్రీతి కుటుంబాన్ని పరామర్శించేందుకు పవన్ కళ్యాణ్ కర్నూలు వెళ్ళిన సంగతి తెలిసిందే. పవన్ ఒత్తిడితో ఈ కేసుపై గత వైసీపీ ప్రభుత్వం ముందుకు కదిలింది. కానీ అప్పటికే సాక్ష్యాధారాలను లేకుండా చేశారని అధికారులు ఆరోపించారు. దీనితో కూటమి

ప్రభుత్వం ఈ కేసును సీబీఐ విచారణకు అప్పగించాలని నిర్ణయించింది. గురువారం జరిగే కేబినెట్ సమావేశంలో కూడా ఈ అంశంపై చర్చించే అవకాశం ఉన్నట్లు- సమాచారం. అయితే తాజాగా.. ఈ కేసుపై డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ స్పందించిన విషయం తెలిసిందే. వైసీపీ హయాంలో తాను చేసిన పోరాటాన్ని.. సుగాలి ప్రీతి తల్లి మర్చిపోవడం బాధాకరమని అన్నారు. ఆపదలో ఉంటే.. చేయి అందించిన తననే ఇలా దూషించడం సరైందా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వాన్ని, సీఎంను ప్రశ్నించే ధైర్యం ఎవరికీ లేనప్పుడు .. సుగాలి ప్రీతి తల్లి పడే బాధను చూసి జనసేన పోరాడిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. పోరాటం కారణంగానే సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించారన్నారు. అలాగే జనసేన పార్టీ పోరాటంతోనే సుగాలి ప్రీతి కుటుంబానికి.. దిన్నెదేవరపాడులో 5 ఎకరాల పొలం, కర్నూలులో 5 సెంట్ల స్థలం.. సుగాలి ప్రీతి తండ్రికి ఉద్యోగం వచ్చిందని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. 2017 సంవత్సరం ఆగస్టు 18న సుగాలి ప్రీతి మృతి చెందింది. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ ప్రీతి మృతదేహం కనిపించింది. ప్రీతి మృతి కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే గత వైసీపీ హయాంలో ఈ కేసును సీబీఐకి అప్పగించినా దర్యాప్తు ముందుకు సాగలేదు. దీంతో ప్రీతి కుటుంబానికి న్యాయం చేస్తామన్న కూటమి నేతల హామీ మేరకు ప్రభుత్వం ప్రీతి కేసును మరోసారి సీబీఐకి అప్పగించింది.

# అమరావతిలో జపాన్ విద్యార్థుల బృందం పర్యటన

**గుంటూరు :** జపాన్‌కు చెందిన యూనివర్సిటీ- ఆఫ్ టోక్యో ప్రతినిధుల బృందం రాజధాని అమరావతిలో మంగళవారం పర్యటించింది. తుళ్లూరు - పెదపరిమి మధ్య ఉన్న పత్తి పంటను పరిశీలించిన ఈ బృందానికి పత్తి సాగు విధానం, పంట ఉత్పత్తి తదితర అంశాలపై సిఆర్‌డిఎ అడిషనల్ కమిషనర్ సాయి సూర్య ప్రవీణ్ చంద్ వివరాలు అందించారు. ఈ సందర్భంగా జపాన్ బృందం అమరావతి పరిసర ప్రాంతాల్లోని భూసార పరిస్థితులు, సాగునీటి సౌకర్యాలు, పంటల దిగుబడులపై ప్రత్యేకంగా వివరాలు సేకరించింది. పత్తి సాగు పద్ధతుల గురించి తెలుసుకుంది. రాజధానిలోని ఎస్ఆర్ఎం, విట్ యూనివర్సిటీ-లను కూడా ఈ బృందం సందర్శించింది. విద్య, వ్యవసాయ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలను పరిశీలించేందుకు ఈ పర్యటన కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఈ బృందంలో టోక్యో వర్సిటీ- అసోసియేట్ ప్రొఫెసర్ యోషియుకి కజాయో, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ప్రొఫెసర్ హయాషి కయోరి, ప్రాజెక్టు స్పెషలిస్ట్ జేమ్స్ ఫెగాన్ ఉన్నారు.



## చెన్నూరు లో పంట నష్టాన్ని పరిశీలించినా మంత్రి గడ్డం వివేకా నంద

**చెన్నూరు సెప్టెంబర్2( సమయం న్యూస్).:** కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం సుందరశాల ప్రాంతంలో భారీ వర్షాల వలన దెబ్బతిన్న పంట పొలా హెచ్లను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి పరిశీలించారు.

## కాళేశ్వరంలో ఇన్వాల్వ్ అయిన వాళ్ళు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు

- వాళ్ల మీద ఇన్వెస్టిగేట్ చేయడానికి సీబీఐకి అధికారం ఉండదు..
- మాజీ సిబిఐ జే డి లక్ష్మీ నారాయణ.

**హైదరాబాద్ సెప్టెంబర్02( సమయం న్యూస్). :** సీబీఐ ద్వారా ఇన్వెస్టిగేట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తే సరిపోదు, కేంద్ర ప్రభుత్వం అనుమతి కూడా ఇవ్వాలి..ముందు రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ ద్వారా ఇన్వెస్టిగేట్ చేయించాలని నిర్ణయించుకొని డీఎస్పీ యాక్ట్ కింద సెక్షన్ 6 నోటిఫికేషన్ ఇష్యూ చేయాలి.. అప్పుడు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకొని సెక్షన్ 5 నోటిఫికేషన్ ఇష్యూ చేస్తే అప్పుడే సీబీఐ ఇన్వెస్టిగేషన్ చేస్తుంది..

## ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 2:( సమయం న్యూస్ ) :** ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం ముఖ్యమంత్రి బెండలపాడు గ్రామంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుందని, పెద్ద ఎత్తున పూర్తయిన ఇండ్లలో పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు జరగడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలంపాడు గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికై అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి కావడం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ గ్రామాన్ని సందర్శించడం విశేషమని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సభా ప్రాంగణానికి వచ్చే లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రవాణా, త్రాగునీరు, పారిశుధ్యం, వైద్య సహాయం, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తిగా చేయాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటలలోపే అన్ని బస్సులు సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందించాలని, ప్రతి బస్సుకు ఒక ఇన్‌ఛార్జ్‌ను నియమించి లబ్ధిదారులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. సభలో అధిక జనసంచారం కారణంగా ఒత్తిడి తలెత్తే అవకాశమున్నందున చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు సభకు రాకుండా చూడాలని సూచించారు. సభ ముగిసిన తరువాత బస్సుల్లో వచ్చిన లబ్ధిదారులు తిరిగి తమ గమ్యస్థానాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేరుకునే వరకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా గౌరవానికి అనుగుణంగా ముఖ్యమంత్రి పర్యటన అత్యంత పకడ్బందీగా , విజయవంతంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## నేటి నుండి జర్నలిస్టులకు ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ వర్క్ షాపు

**హైదరాబాద్ సెప్టెంబర్02( సమయం న్యూస్). :** తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన " ఆర్టిఫిషియల్ ఇంటలింజేన్స్ (A.I.) వర్క్షాప్ – టూల్స్ % టెక్నిక్స్" శిక్షణా కార్యక్రమం 2025 సెప్టెంబర్ 3వ తేదీ, బుధవారం ఉదయం 10.00 గంటలకు నాంపల్లి, మీడియా అకాడమీ ఆడిటోరియంలో నిర్వహించబడుతుందని మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్షాప్లో జర్నలిజం రంగానికి సంబంధించిన ఆధునిక టూల్స్, టెక్నిక్స్, వృత్తిపరమైన నైపుణ్యాలపై నిపుణులు సవివరంగా మార్గదర్శనం చేయనున్నారు. జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు.

గమనిక: –ఈ వర్క్ షాప్ మొదటగా హైదరాబాద్కు చెందిన జర్నలిస్టులకు నిర్వహిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలి. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న జర్నలిస్టులు మాత్రమే హాజరు కావాలి. నమోదు చేయని వారు ఈ కార్యక్రమంలో పాల్గొనరాదు. మీడియా అకాడమీ తరపున జర్నలిస్టులకు అందజేస్తున్న ఈ శిక్షణ వర్క్షాప్లో పాల్గొని, జర్నలిజం రంగంలోని నూతన పరిజ్ఞానం పొందాలని ఆకాంక్షిస్తున్నాము.

స్థలం:మీడియా అకాడమీ ఆడిటోరియం, 5వ అంతస్తు, నాంపల్లి, తేదీ:03-09-2025 (బుధవారం) సమయం: ఉదయం 10.00 గంటల నుండి 1-00 గంట వరకు.

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నాగరాజు గారు, మాజీ టీపీసీసీ ఉపాధ్యక్షుడు సాంబయ్య



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..** ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ % వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు, మాజీ టీపీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీ దొమ్మాటి సాంబయ్య గారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పోలపల్లి బుచ్చిరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు....

## గణనాథుడి విగ్రహాల వద్ద కొనసాగుతున్న పూజలు.






**రాయపోల్,సెప్టెంబర్2:** రాయపోల్ మండల వ్యాప్తంగా గణనాథుల వద్ద భక్తీ శ్రద్ధలతో పూజలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రం రాయపోల్ లోని బీసీ కాలనిలో చిన్నారులు రెండు నెలలు నుండి మట్టి విగ్రహాన్ని తయారుచేసి ప్రతిష్టించి పూజలు కొనసాగిస్తున్నారు. కాలుష్య రహిత సమాజ కోసం ఆదర్శంగా నిలిచారు. రంగులు ఉపయోగించిన విగ్రహాల వల్ల నీటి కాలుష్యం ఏర్పడుతుందని ఉద్దేశంతో మట్టి విగ్రహాన్ని తయారుచేసి చిన్నారులు ప్రతిష్టించారు. అలాగే బీరప్ప యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# బాధిత కుటుంబానికి మరోసారి LOC కాపీనీ అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు

**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..** ఆపధకాలంలో మరోసారి అండగా నిలిచిన ఎమ్మెల్యేనాగరాజు గారికి కృతజ్ఞతలు తెలిపిన బస్కురి కళ్యాణి గారి కుటుంబ సభ్యులు..రూ.2,50,000/–ల LOC కాపీనీ నేడు వారి కుటుంబసభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు.

ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బస్కురి కళ్యాణి న్యూరో సమస్యతో బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి నుంచి రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయలు) ఇటీవల కేటాయించి మరల నేడు మరొక 2,50,000(రెండు లక్షల 50 వేల రూపాయల) విలువ గల ఎల్ఓసి కాపీ నీ గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కేఆర్ నాగరాజు గారు ప్రత్యేక చొరతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం ఆమె భర్త బస్కురి రాజేందర్ గారికి అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు...నా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దు విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే నాగరాజు గారు విజ్ఞప్తి చేశారు...ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు బస్కురి కళ్యాణి గారు ఎమ్మెల్యే నాగరాజు గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.....ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు పోలపల్లి బుచ్చిరెడ్డి తో పాటు పాల్గొన్నారు.



## "ప్రజా రవాణాకు ఇవ్వబందులు లేకుండా ప్రత్యేక చర్యలు

- వర్షాలతో గుంతలుగా మారిన ములుగు రోడ్డు జంక్షన్ మరమ్మత్తులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని..
- శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే నాయిని..

**"సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..** ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు. ములుగు రోడ్డులో ఇటీవల ఏర్పడిన గుంతలు, పాక్షికంగా దెబ్బతిన్న రహదారులపై శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ రోజు ఆయన ములుగు రోడ్డు వద్ద గుంతల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అనవసరమైన ఇబ్బందులు కలగకుండా, రహదారి మ–రమ్మతులను వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా, కూడలిలో రోడ్డు విస్తరణ మరియు సీసీ రోడ్డు ఏర్పాటు అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు. రానున్న రోజుల్లో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి %జుఎ% శ్రీనివాస్ రావు,టీపీసీసీ మెంబెర్ బత్తిని శ్రీనివాస్ రావు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయ సురేందర్,మాజీ కార్పొరేటర్ అబూబకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు,రెడ్ క్రాస్ సభ్యులు బిల్లా రమణ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు సంగీత్ నాయకులు మామిడిశెట్టి రాజు,కమల్,వరుణ్,రాకేష్,అనిల్,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## వామపక్షాల క్షీణతకు డబ్బు అధికార రాజకీయాలే కారణం

- సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు మహమ్మద్ సలాం
- ( సమయం ఇంటర్వ్యూలో......)



**ఖమ్మం, సెప్టెంబర్ 2 :( సమయం న్యూస్ ):** ఖమ్మంలో సిపిఐకు మారు పేరు మహమ్మద్ సలాం ... మహమ్మద్ సలాం అంటే సిపిఐ అనే విధంగా ఆయనకీర్తి ప్రతిష్టలు అర్జించారు. ఖమ్మం నగరం లో ... సిపిఐ నాయకుడిగా 43 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఆయన సొంతం. ప్రస్తుతం ఖమ్మం జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడుగా , రాష్ట్ర కమిటీ సభ్యుడుగా వ్యవహరిస్తున్న మహమ్మద్ సలాం ... సమయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి యం డి. షఫీ యు జమ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో .... ఉమ్మడి ఖమ్మం జిల్లాలోవామపక్షాలు గతంలో బలంగా ఉంటూ , శాసనసభలో , పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించి , ఉమ్మడి ఖమ్మం జిల్లాను కమ్యూనిస్టు కంచుకోటగా తీర్చిదిద్దిన చరిత్ర ఉంది. నేడు వామపక్షాల వైభవం , ప్రాబల్యం క్షీణించుకొని పోయింది. " కమ్యూనిస్టులు సైతం బూర్జువ పార్టీల నాయకుల తరహా లోనే .... తయారు కావడం ... ప్రజలలో విశ్వసనీయతను కోల్పోవడం అనే ఆరోపణలు , విమర్శలు ఉన్నాయి." కాగా , ఈ విషయం పై అడిగిన ప్రశ్నకు ... డబ్బు , అధికార రాజకీయాలే కారణమని స్పష్టం చేస్తూ ... ఇవి ఎల్లకాలం ఉండవని మహమ్మద్ సలాంతెలిపారు. జనంతో మమేకమై వారి సమస్యల సాధనకు నిత్యం పోరాడింది , పోరాడుతున్నది కమ్యూనిస్టులు మాత్రమేనని పేర్కొన్నారు. డబ్బు , అధికార రాజకీయాలనుతిప్పికొడుతూ కూనం నేని సాంబశివరావు వంటి ప్రజాభిమానం గలవారు కొందరు శాసనసభలో ప్రాతినిధ్యం వహిస్తూనే ఉన్నారని తెలిపారు. ఒక ప్రశ్నకు సమాధానంగా గత బి.ఆర్.ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల మధ్య ఎలాంటి తేడా లేదని వివరించారు. ముస్లిం మైనార్టీల విషయంలో రెండు పార్టీల వైఖరి ఒకే విధంగా ఉందని ఆరోపించారు. పేద ప్రజల ఇళ్ల స్థలాల సాధనలో , వక్ఫ్ భూముల పరిరక్షణలో , భూ అక్రమణల అంశంలో సిపిఐ రాజీలేని పోరాటాలు చేసిందని , 1988 దశకం లోనే తన నేతృత్వంలో వక్ఫ్ భూములపై పోరాటం చేసాంన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి అభివృద్ధి విషయంలో అటు పాలకవర్గాల ఇటు పార్టీల వైఖరి ఒకే విధంగా ఉందన్నారు. వారి పట్ల అణచివేత , నిర్లక్ష్యం , అవకాశాలను కల్పించకపోవడం చేస్తున్నారన్నారు. మైనార్టీ సంస్థలు ఉన్నప్పటికీ వాటికి నిధుల కేటాయింపు ఏమాత్రం లేదని విమర్శించారు. సిపిఐ జిల్లాలో సంస్థాగతపరంగా బలంగా ఉందని , స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా చాటు తామని ధీమా వ్యక్తం చేస్తూ , త్వరలోనే తమ పార్టీ సిపిఐ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని మహమ్మద్ సలాం ఆశాభాన్ని ప్రకటించారు.

## మచ్చలేని నాయకుడు చెరుకు ముత్యం రెడ్డి.

- నివాళులర్పించిన దుబ్బాక నియోజకవర్గ
- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట సెప్టెంబర్ 02 (సమయం న్యూస్) :** తోగుట మండలంలోని తుకాపూర్ గ్రామంలో గల శ్రుతి వనంలోని , మెట్టు బండారుపల్లి లోని గల స్వర్గీయులు శ్రీ చెరుకు ముత్యం రెడ్డి కాంస్య విగ్రహానికి ముత్యం రెడ్డి సతీమణి విజయమ్మ , కుమారుడు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. తదనంతరం తను మాట్లాడుతూ మా నాన్న గారు ఉమ్మడి రాష్ట్ర మంత్రి వర్యులుగా, నియోజకవర్గ ఎమ్మెల్యే గా ఎన్నో సేవలు అందించారు. నేడు కూడవెల్లి వాగు నిండు కుండలా ఉంది అంటే ముందు చూపుతో చెక్ డ్యాంలు నిర్మించడమే అని రైతాంగానికి నేడు ఎంతో మేలు జరుగుతుంది అన్నారు. అలాగే ఎన్నో కళాశాలలు,సబ్ స్టేషన్ లు,రోడ్లు, అంగన్వాడీ భవనాలు,మహిళా సంఘాలు, పాఠశాలలు,ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఘనత చెరుకు ముత్యం రెడ్డి గారిది అని నేను మా నాన్న గారి ఆశయాల బాటలోనే నడుస్తూ దుబ్బాకను మరింత అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, %చీూఖ×% నాయకులు, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 79వ యోనెక్స్-సన్‌రైజ్ సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్ ప్రారంభం

### హార్ట్‌ఫుల్‌నెస్ గోపిచంద్ అకాడమీ వేదికగా

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** హార్ట్‌ఫుల్‌నెస్ గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో, కాన్హా శాంతి వనంలో సెప్టెంబర్ 2 నుంచి 5 వరకు జరుగుతున్న 79వ యోనెక్స్-సన్‌రైజ్ సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్ 2025 కు భాజపట్టేలా ఆరంభమైంది. ఉద్వాటన కార్యక్రమానికి ఐటీ మంత్రి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నేషనల్ చీఫ్ కోచ్ శ్రీ పుల్లెల గోపిచంద్, షాద్నగర్ ఎమ్మెల్యే శ్రీ కె. శంకరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ "అద్భుతమైన వసతులు, ప్రశాంత వాతావరణం కలిగిన హార్ట్‌ఫుల్‌నెస్ గోపిచంద్ అకాడమీ ఈ స్థాయి క్రీడా పోటీలకు సరైన వేదిక. ఇక్కడ ఆటగాళ్లలో అంతరాత్మీయ స్ఫూర్తి పెంపొందుతుంది" అని అన్నారు. పుల్లెల గోపిచంద్ మాట్లాడుతూ "ఇక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లు కేవలం చాంపియన్లుగానే కాకుండా, అవగాహనతో, క్రమశిక్షణతో, సమగ్ర వ్యక్తిత్వంతో ఎదుగుతారు. ఈ ఛాంపియన్‌షిప్స్ ద్వారా ఆటగాళ్లు ఆత్మవిశ్వాసం, స్నేహభావం పెంపొందించుకోవాలి" అన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ గురూజీ దాజీ మాట్లాడుతూ "క్రీడలు విద్యా వ్యవస్థలో ప్రధాన భాగం



కావాలి. శారీరక దారుఢ్యం మాత్రమే కాకుండా ధ్యానం కలిపితే ఆటగాడికి మైదానంలోనూ, జీవితంలోనూ సమతుల్యం కలుగుతుంది" అని పేర్కొన్నారు. ఈ టోర్నీలో టీమ్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ సెప్టెంబర్ నేడు, ఫైనల్స్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ సెప్టెంబర్ 5న జరగనున్నాయి. గ్రాండ్ ఫైనల్‌కు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ % మేనేజింగ్ డైరెక్టర్ సోని బాలా దేవి, పుల్లెల గోపిచంద్ తదితరులు హాజరుకానున్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ 160 దేశాల్లో 5,000 కేంద్రాలతో, లక్షలాది సాధకులతో, విద్యార్థులు, ఉద్యోగులకు ఆధ్యాత్మికత, ధ్యానం ద్వారా సమతుల్య జీవనానికి మార్గనిర్దేశం చేస్తోంది.

# ధర్నా కీ దిగిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు గారి మరియు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశానుసారం పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో భారీగా ధర్నా కీ దిగిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ గారి పై సిబిఐ అక్రమ కేసును ఖండిస్తూ పర్వతగిరి మండల కేంద్రంలో రాస్తారోకో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది

బీఆర్ఎస్ పర్వతగిరి మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మరియు సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్ గారు మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టుతో

కమిషన్ పేరుతో కేసీఆర్ పై బురద చల్లే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని కేంద్రంలో రాహుల్ గాంధీ సిబిఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే తెలంగాణలో రేవంత్ రెడ్డి సిబిఐ కి కాలేశ్వరం అప్పజెప్పడం అనేది ఒక పెద్ద నాటక వ్యవహారం చంద్రబాబు ద్వారా జరుగుతుందని, కాలేశ్వరం మొత్తం 94 వేల కోట్ల ఖర్చు అయితే ఒక లక్ష కోట్లు అవినీతి అనటానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గుండాలి అని, మేడిగడ్డకు సుమారుగా 150 నుండి 200 కోట్ల రిపేరు ఖర్చు అవుతుందని అది కూడా మేడిగడ్డ నిర్మించిన కంపెనీ నే భారీస్తుందని చెప్పిన ఎందుకు రిపేరు చేయలేదు...? అసెంబ్లీలో మా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అడిగిన ఏ ఒక ప్రశ్నకు అయినా సరిగా సమాధానం చెప్పలేక సిబిఐ కి అప్పజెప్పారు..! ఘోస్ కమిషన్ కూడా



చెప్పింది రిపేర్ చేయాలి అని, మ్యారేజ్ రిపేరు చేస్తే మిగతా ప్రాజెక్టు అంతా ఓకే అని కదా అర్థం తెలంగాణ తెచ్చుకుందే నీళ్ల కోసం ఇప్పుడు అదే నీళ్లు ఆంధ్రకి తరలిస్తూ మనం బోసపడే రోజులు కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్ ,మాజీ ఏఎంసీ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ నునవత్ పంతులు మాజీ ఏఎంసీ డైరెక్టర్ యుగేందర్ రావు మాజీ జిల్లా రైతుబంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు స్థానిక ఎంపీటీసీ మాడుగుల రాజు ,మాజీ మండల రైతు బంధు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ కరిమీల మోహన్ రావు, మాజీ సర్పంచ్ లు,ఏర్పుల శ్రీనివాస్,సంపెల్లి పరమేశ్వర్ రావు,అమడగాని రాజు యాదవ్, బానోత్ వెంకన్న ,గొనె సంపత్,గొప్పగాని రాజు,మండల ఉపఅధ్యక్షులు చింతల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ గౌడ్,మండల నాయకులు ధర్నోజ్ దేవేందర్ చారి, చిన్న మాధవ రావు, జాటోత్ బద్రు, రంగు కుమార్ గౌడ్,జీడీ గట్టయ్య,చిరుత విజయ్,మండల మహిళా అధ్యక్షురాలు బరిగేల విజయ, శనిగారపు శశిరేఖ, నాయకులు బోట్ల భాస్కర్, దబ్బేట నరేష్, దొమ్మటి రాజు, రాపాక రాజశేఖర్, బోట్ల శ్రీకాంత్ చిన్నపెల్లి అజయ్ మరియు మండల సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు యూత్ అండ్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# వరంగల్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం

**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..** వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, అపర భగీరథుడు శ్రీ కేసీఆర్ గారి ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు, సీబీఐ విచారణ నిర్ణయానికి వ్యతిరేకంగా వరంగల్ చౌరస్తా వద్ద భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ భారీ నిరసన కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ మరియు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు శ్రీ నన్నపనేని నరేందర్ గారు అధ్యక్షత వహించారు. అనంతరం సభను ఉద్దేశించి శ్రీ నన్నపునేని నరేందర్ గారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టు, రైతుల ప్రాణాధారం. మా ప్రియతమ నాయకుడు శ్రీ కేసీఆర్ గారు నిర్మించిన ఈ ప్రాజెక్టు వల్ల లక్షల ఎకరాలు సస్యశ్యామలమయ్యాయి. రైతుల చెమటతో పండిన పంటలు నిండుగా పండాయి.

కానీ విచారకరం ఏమిటంటే –ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, తెలంగాణ రైతుల మేలు పక్కన పెట్టి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తొత్తుగా మారి కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తున్నారు. సీబీఐ విచారణ పేరుతో ప్రాజెక్టును కేంద్రానికి తాకట్టుపెట్టి, రాష్ట్ర గౌరవాన్ని, రైతుల భవిష్యత్తును రాజకీయాల బలి పీఠంపై ఉంచారు. ఇది క్షమించరాని తప్పు

" కాళేశ్వరం రైతుల ఆస్తి – రేవంత్ చేతికి బానిస కాదు!" "కాళేశ్వరం తెలంగాణ గౌరవం – సీబీఐ ఆటల బలి కాదు!"

" రైతు నీరు కాపాడాలి – కుట్రలను అడ్డుకోవాలి!"

బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ రైతు పక్షాన నిలిచిందని, ఎప్పటికీ నిలుస్తుందని స్పష్టం చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడే వరకు, తెలంగాణ రైతు భవిష్యత్తు సురక్షితం అయ్యే వరకు పోరాటం ఆగదని





హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు పరిధిలోని 24 డివిజన్ల సంబంధించిన కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ఇన్చార్జిలు ముఖ్య నాయకులు విభజన నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

జై తెలంగాణ! జై కాళేశ్వరం!

# "నవ యంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం..



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..** "ఈరోజు వరంగల్ నగరం లోని 33 వ డివిజన్ పెరుకవాడలో నవ యంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు అన్నదాతలు. మేంగని రాజు. బల్ల గోపి. కోమాకుల భాస్కర్. అడప కిరణ్ కుమార్. మరియు కమిటీ సభ్యులు. అడప అవినాష్ తదితరులు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దిడ్డి నరేందర్ . విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు స్థానిక ప్రజలు వెయ్యి మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు

# చెరుకు ముత్యం రెడ్డి వర్ధంతి వేడుకలు.



రాయపోల్ మండల కేంద్రం రాయపోల్ లో మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యం రెడ్డి 6వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తప్పేట సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మహారాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గ ప్రసాద్, కిష్టరెడ్డి,గోపాల్, అధికార ప్రతినిధి కృష్ణగౌడ్, మహేష్, పూర్ర నర్సింలు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాదగిరి,చందు,ముంగిస్ పల్లి గ్రామ అధ్యక్షులు రాజు తదితరులు ఉన్నారు.

# పరిసర ప్రాంతాలను పరిశుద్ధంగా ఉంచుకోవాలి

- మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్.



**రాయపోల్,సెప్టెంబర్2:** ప్రతీ ఒక్కరు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి బాబూ నాయక్ అన్నారు. మండలం లోని రాయపోల్,కొత్తపల్లి లో మంగళవారం ఆశా వర్కర్లు డ్రైడే కార్యక్రమం నిర్వహించగా అందులో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసరా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని సఫాయి కార్మికులకు సూచించారు. రోడ్లపై,విధుల్లో చెత్తను పారవేయవద్దని దాంతో దోమలు,ఈగలు వంటివి వ్యాపించి అంటువ్యాధులు రావడానికి అవకాశం ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పరిసరా ప్రాంతాలలో మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాలన్నారు. ఈ లో సెక్రెటరీ లు శివకుమార్,పరమేశ్వర పాల్గొన్నారు.

# తొగుట లో ఘనంగా మండల స్థాయి క్రీడా పోటీలు.



**తొగుట సెప్టెంబర్ 02 (సమయం న్యూస్) :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2025 లో భాగంగా తేదీ 2-9- 2025 రోజున స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొగుట ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు అత్యంత ఘనంగా నిర్వహించనైనది. ఈ క్రీడలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల బాల బాలికలు అండర్ 14 మరియు అండర్ 17 విభాగంలో కోకో ,వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలను నిర్వహించడం జరిగినది ఈ క్రీడలలో గెలుపొందిన బాల బాలికలకు బహుమతుల ప్రధానం చేయనైనది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా తొగుట మండల ఎంపీడీవో శ్రీ శ్రీనివాస్ రెడ్డి గారు హాజరై క్రీడోత్సవాలను ప్రారంభించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రీడలు చాలా ముఖ్యమైనవని అవి విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి దోహదపడతాయని విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ వి నరసయ్య గారు మాట్లాడుతూ విద్యార్థులు ఈ క్రీడలలో పాల్గొని క్రీడా స్ఫూర్తి చాటాలని తెలిపారు భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని సూచించినారు ఇట్టి క్రీడోత్సవాలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీగిరి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బహుమతుల ధాతగా వ్యవహరించినారు ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ తోగుట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఏ ఉపేందర్ మరియు మండల పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమస్యలపై 30వ డివిజన్ లో సిపిఐ పాదయాత్ర



**ఖమ్మం , సెప్టెంబర్ 2: ( సమయం న్యూస్ )** సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో 30వ డివిజన్ లో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ప్రతినిధి బృందం మంగళవారం పాదయాత్ర తలపెట్టింది. 30వ డివిజన్ లో నిల్వ నీరు తొలగించాలని , డ్రైనేజీలను శుభ్రం చేయాలని , చెత్త చెదరాన్ని నిర్మూలించాలని ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సలాం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విష జ్వరాలు వ్యాప్తి చెందుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నూనె శశిధర్ , చల్లా శ్రీను, నూనె నాగమణి, రాజేశ్వరి ,గోపి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ సెంటర్ లో టిఆర్ఎస్ నాయకుల నిరసన



**ఖమ్మం , సెప్టెంబర్ 2 :** ( సమయం న్యూస్ ) కాలేశ్వరం అక్రమాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ కు కేసును అప్పగించాలనే నిర్ణయంపై ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విఆర్ఎస్ శ్రేణులు నిరసన తలపెట్టాయి. ఖమ్మం జిల్లా కేంద్రం ఖమ్మం నగరంలో జిల్లా పరిషత్ సెంటర్ లో మంగళవారం ఆ పార్టీ నాయకులు నిరసన ప్రకటించారు. పోలీసులు వెంటనే వారిని అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నగర అధ్యక్షుడు పి. నాగరాజు , నాయకులు ఆర్ జె సి కృష్ణ , కిరణ్ , బచ్చు విజయకుమార్ , మక్బూల్ , తాజుద్దీన్ , నాగాచంద్రారెడ్డి , మురళి , కిషోర్ , ఖమర్, ఎస్కే. షకీలా తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ గారి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



గత కొద్దిరోజులుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తూ ఎమ్మెల్సీ కవిత గారు చేసే పనుల వలన పార్టీకి నష్టం జరుగుతుందని గుర్తించి, పార్టీకి నష్టం కలిగించే వ్యక్తి ఎవరినైనా ఉపేక్షించేది లేదని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉన్న సైన్యం. కేసీఆర్ గారు గతంలోనే చెప్పారు తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా సహించమని చెప్పారు. కన్నకూతురు కంటే కూడా కష్టం లో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయం. పార్టీ కంటే ఎవరు పెద్ద వారు కాదనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైంది ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు, ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ గారు.

# రంగి కృష్ణ ను సన్మానించిన జిల్లా విద్యాధికారి



**వెల్దుర్తి సెప్టెంబర్ 2, ( సమయం న్యూస్):** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామ యువకుడు రంగి కృష్ణ సేవలు ఎంతో గొప్ప వని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. మంగళవారం రోజు వెల్దుర్తి మండలం జలాల్పూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న 95 మంది విద్యార్థినీ, విద్యార్థులకు,కృష్ణ తన సొంత డబ్బులు 40 వేల రూపాయలతో క్రీడా దుస్తులను జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో యువకుడు కృష్ణ కొన్నేళ్లుగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తన వంతు ఆర్థిక సాయం చేయడం హర్షనీయమని ఆయనను అభినందించి, గ్రామస్తుల ముందర శాల్వాతో సన్మానించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో కృష్ణాలాంటి యువకుడిని స్ఫూర్తిగా తీసుకొని యువకులు పాఠశాలను అభివృద్ధి చేస్తే మరింత విద్య విద్యార్థులకు అందుతుంది అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ జి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం మాట్లాడుతూ యువకుడు కృష్ణ తనకు ఎన్నో ఏళ్లుగా పరిచయమున్న వ్యక్తి అని తనకి ఎప్పుడు గ్రామానికి, పాఠశాలకు, సేవ చేయాలని తపన ఉంటుందని పలుమార్లు తన సూచనలు సలహాలు తీసుకొని సుమారు 10 ఏళ్లుగా పాఠశాలకు తను ఆర్థికంగా ఉన్నా లేకున్నా ఏదో సేవ చేస్తూ గ్రామస్తుల, ఉపాధ్యాయుల, మన్ననలు పొందుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, సీతారాం, మాజీ మండల విద్యాధికారి యాదగిరి, ప్రధాన ఉపాధ్యాయులు సురేష్, కుమార్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిన్నారంలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

- 42శాతం బిసి బిల్లును బిజెపి నాయకులే ఆమోదింప చేయాలి
- జిన్నారం మండల కాంగ్రెస్ నాయకులు.



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 2 (సమయం):** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహించింది. సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలోని మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఇందులో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి రాష్ట్రపతి, గవర్నర్‌లకు పంపిన 42% బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రంలో బిజెపి నాయకులు తక్షణం ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచార సమయంలో బిసి డిక్లరేషన్ పై మాట ఇచ్చిన ప్రకారం ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ప్రకారం మడమ తిప్పకుండా బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ 61% రిజర్వేషన్లు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ బిల్లును ఆర్టికల్ 9లో చేర్చేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సిబిఐ దర్యాప్తు జరగాలని, నిర్దోషులైతే బిఆర్ఎస్ నేతలు భయపడాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు అశోక్, శ్రీనివాస్, అందూర్ సత్యనారాయణ, పుట్టి భాస్కర్, రాజు, సీతారాం సింగ్, నరేష్, నకిర్తి రమేష్, పల్నాటి భాస్కర్, నరేష్ గౌడ్, మన్నే రఘు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో యువనాయకుడి సేవా కార్యక్రమం

**పటాన్ చెరు, సెప్టెంబర్ 2,(సమయం) :**తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లి గ్రామంలో కుమ్మరి కుంట చెరువులో ప్రజలకు అవసరమైన విద్యుత్ సదుపాయం కల్పించేందుకు బీఆర్ఎస్ యువనాయకుడు బాలగౌని సాయిచరణ్ గౌడ్ తన సొంత నిధులతో విద్యుత్ దీపాలను మంగళవారం ఏర్పాటు చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం ద్వారా ఆయన ప్రజల భద్రత పట్ల తన కర్తవ్యబద్ధతను చాటుకున్నారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రజల అవసరాల కోసం ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా సాయిచరణ్ గౌడ్ గారు నిలుస్తున్నారని ప్రశంసించారు.

# వైయస్ రాజశేఖర రెడ్డి గారి వర్ధంతి వేడుకలు

- టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాయిని యాదగిరి
- గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ ఛైర్మన్ మద్దూరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 2 :** ఈరోజు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణంలోని ప్రజ్ఞాపూర్ లోని మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి టీపీసీసీ ప్రచార కార్యదర్శి నాయిని యాదగిరి గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ ఛైర్మన్ మద్దూరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహా నేత,108 అంబులెన్స్ లను ప్రవేశపెట్టి అత్యవసర చికిత్స అందించిన మహా నేత, ఏక కాలంలో రుణమాఫీ చేసిన నాయకుడు, ఆరోగ్య శ్రీ ద్వారా పేద ప్రజలకు ఖరీదైన వైద్యాన్ని అందించిన నాయకులు వైయస్ రాజశేఖరరెడ్డిని వారీ సేవలను కొనియాడారు, వారు చేసిన సేవలు ప్రజల్లో ఎప్పుడూ చిరస్మరణీయమని అన్నారు, రాజశేఖరరెడ్డి ని వారి సంక్షేమ పథకాలను స్ఫూర్తిగా తీసుకుని ఈరోజు మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు వారిని అనుసరిస్తూ ప్రజా పాలనను ప్రజలకు అందిస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మన్నే కృపానందం, సిద్ధిపేట జిల్లా సీనియర్ నాయకులు ఉప్పల ప్రవీణ్ గుప్తా,మాజీ ఎంపీటీసీ తాళ్ల ఆంజనేయులు గౌడ్, ఆత్మా కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా,, మామిడి కృష్ణ, శాతం స్వామి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బాలయ్యగారి రాజు గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు షేర్ల భాస్కర్ నేత, కొండా రవి ముదిరాజ్, బంటి తదితరులు పాల్గొనడం జరిగింది

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..**పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన ముదురుకోళ్ల హనుమమ్మ గారు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు...ఇటీవల ద్విచక్ర వాహనం పై నుంచి ప్రమాదానికి గురైన పిట్టల రాజు ముదిరాజ్ మరియు కాలు ఆపరేషన్ జరిగి నడవలేని స్థితిలో ఉన్న పిండి సూరయ్య ను పరామర్శించిన... పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు , సొసైటీ చైర్మన్ ఎం మనోజ్ గౌడ్ , ఏఎంసీ వైస్ చైర్మన్ ఎడుదొడ్ల జితేందర్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ యుగంధర్ రావు ,మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్ , పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు , మాజీ సర్పంచులు ఏర్పుల శ్రీనివాస్ బానోత్ వెంకన్న నాయకులు ముదురుకోళ్ల రాజు ST సెల్ జాటోత్ బద్రు నాయక్, బానోత్ బాలు సోషల్ మీడియా చిన్నపెల్లి అజయ్ తదితరులు ఉన్నారు...

# భద్రకాళి సమేత వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు



**పటాన్ చెరు, గుమ్మడిదల, సెప్టెంబర్ 2,(సమయం) :**సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని వీరన్న గూడెం గ్రామంలో గల శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, డివిజనల్ ఇన్స్పెక్టర్ రంగారావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి శశిధర్ గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత 51 రోజులకు ఆలయ హుండీ ఆదాయం 16,50,038/- రూపాయలు వచ్చిందని అన్నారు. అన్నదానము ఉండే ఆదాయం 75,599/- రూపాయలు వచ్చిందని ఆయన తెలిపారు. ఆలయము దిన దినాభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కలిగిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు శ్రీనివాస్ గౌడ్ అశోక్ గౌడ్, పూజారి కృష్ణ, కోన్నబోయిన రాజు, వీరస్వామి యాదవ్, భాస్కర్ గౌడ్, యాదగిరి గౌడ్, బజరంగ్ సింగ్, శ్రీమతి ఆశ, ఆలయ పర్యవేక్షకులు సోమయ్య, మాజీ ఎంపిటిసి నాగేందర్ గౌడ్ మాజీ ధర్మకర్త లక్ష్మీనారాయణ భాస్కర్ రెడ్డి పోలీస్ సిబ్బంది ఆలయ అర్చకులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు

- రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్



**ఖమ్మం, సెప్టెంబర్ 2 : ( సమయం న్యూస్ ) :** జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామాల్లో హౌజింగ్ ఎండి పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో నిర్మాణంలో ఉన్న కె. ఉమ, సిహెచ్. సునీత, వెంకటమ్మ, ఆండాలమ్మ, లలిత, వెంకటరమణమ్మ ల ఇందిరమ్మ ఇండ్లను, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన విజయకుమారి, నరేష్, మమత, రాజ్యం ల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో నిర్మాణాల్లో ఇబ్బందులు కల్గుతున్నాయా, ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు, నిర్మాణం ఖర్చు, బిల్లులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నది, మంజూరు మొదలు ఏ దశలోను అధికారులు ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. ఇంతవరకు ఎన్ని విడతల డబ్బు ఖాతాల్లో జమ అయింది అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ ఖాతాలో జమ మెత్తం ఇంటి నిర్మాణానికి వాడాలన్నారు. ఎంత ఎస్ఎఫ్టి లో ఇల్లు కడుతున్నది, ఇప్పటికి అయిన ఖర్చు, ఇంకనూ అయే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లతో సంతోషం వ్యక్తపరుస్తూ అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారని అన్నారు. అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల విషయమై సంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని గ్రూప్ గా ఏర్పాటు చేసి, ఇటుక, సిమెంట్, ఐరన్, తదితర నిర్మాణ సామాగ్రి బల్క్ గా తక్కువ రేట్ లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌజింగ్ ఎండి పర్యటన సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, ఎంపిడివో లు రామచందర్, శ్రీదేవి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

- మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 2 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ నాయకులు సిద్ధం కావాలని గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మండల పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 26 మండలాల్లో బీజేపీ ప్రభావం చూపుతోందని ఆయన స్పష్టం చేశారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ప్రాదేశికం, మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుపొందుతామని వారు ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా పరిషత్ పై జెండా ఎగరవేస్తామని ఆశా భావం వ్యక్తం చేశారు. మెజార్టీ మండలాల్లో మండల పరిషత్తులను కైవాసం చేసుకుంటామన్నారు. 508 గ్రామపంచాయతీలో సగం కు పైగా బీజేపీ నాయకులు గెలుపు పొందుతారని వారు చెప్పారు. ఎన్నికలకు సిద్ధమవుతున్నామని వారు అన్నారు. మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు శంకర్ ముదిరాజ్ నాయకత్వంలో ముందుకు వెళ్తున్నామని వారు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలు ప్రజలకు పూసగొచ్చేలా వివరిస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు సురేష్, నాయిని సందీప్,వెంకట్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, బారు అరవింద్, నాగు ముదిరాజ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో బీసీ రిజర్వేషన్ 42% సాధన

- గుమ్మడిదలలో కాంగ్రెస్ విజయోత్సవం
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింహారావు ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ, సంబరాలు



**పటాన్ చెరు,గుమ్మడిదల, సెప్టెంబర్ 2,(సమయం) :**తెలంగాణ శాసనసభ, మండల,మున్సిపల్ ఎన్నికల్లో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే చారిత్రక నిర్ణయం కాంగ్రెస్ పార్టీ తీసుకుంది. ఆగస్టు 31న ఆమోదించిన పంచాయతీ రాజ్ బిల్లు 2025, మునిసిపాలిటీస్ బిల్లు, 2025కు లెజిస్లేటివ్ కౌన్సిల్ కూడా మద్దతు తెలిపింది. దీంతో మె-ుత్తం రిజర్వేషన్లపై ఉన్న 50% పరిమితి తొలగించబడింది. ఈ చారిత్రక నిర్ణయాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలో కాంగ్రెస్ పార్టీ ఘనంగా విజయోత్సవం జరుపుకుంది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్ట నర్సింగ్ రావు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు స్వీట్లు పంచిపెట్టి ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం కాంగ్రెస్ ఎప్పటినుంచో పోరాటం సాగించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పోరాటం విజయవంతమైందని పేర్కొన్నారు. న్యాయానికి మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. గ్రామాల అభివృద్ధికి ఇది కొత్త అవకాశాలు తెరుస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, మాజీ సర్ప ంచులు జయశంకర్ గౌడ్, తులసీ దాస్, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్తహీన రోగులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

- గజ్వేల్ లో వైద్యం చేయించుకున్న జిల్లా కలెక్టర్ హైమావతి
- వైద్యులు అందుబాటులో ఉండాలి.



**సమయం గజ్వేల్ న్యూస్ సెప్టెంబర్ 2 :** సీజన్ వ్యాధులు మూలంగా రక్తహీనులుగా ఉన్న వ్యక్తులకు మెరుగైన వైద్యం కోసం సిద్ధిపేటకు తరలించాలని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణం పాత బస్తీలో బస్తీ దవాఖాన ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజన్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు చిత్తశుద్ధితో ఉండాలని వైద్యులకు సూచించారు. డెంగ్యూ కేసులు ఎన్ని వచ్చాయని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బస్తీ దావకాన ముందు ఇంటిలో డెంగ్యూ పాజిటివ్ కేసులు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా ఆ అమ్మాయిని పిలిపించి వెంటనే సిద్ధిపేటకు తరలించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్లేట్స్ కౌంట్లు లక్ష కంటే తక్కువగా ఉంటే సిద్దిపేట జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్ళవద్దని ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. అంతేకాకుండా ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటిని నిలవకుండా చూసుకోవాలన్నారు. ఇంటిలో నీరు నిలువ చేస్తున్న డ్రమ్ములు, నీటి కుళాయిలు వెంటనే శుభ్రం చేసుకోవాలని ఆమె కోరారు. డ్రమ్ములపై మూతలు పెట్టుకోవాలని ఈగలు దోమలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె సూచిం చారు. ఇంటింటికి ఫీవర్ సర్వేలో డెంగ్యూ కేసులు ఎన్ని వస్తున్నాయని వైద్య సిబ్బందిని తెలుసుకున్నారు. రోగులకు అందించే వైద్యం క్షేత్రస్థాయిలో ఎలా అం దుతుందో పరిశీలన చేస్తున్నట్లు ఆమె తెలిపారు. వైద్య సి బ్బంది సంబంధించి అటెండర్స్ రిజిస్టర్ను పరిశీలన చేశారు.

జర బీపీ చెక్ చెయ్ ..జరా నా బీపీ చెక్ చెయ్ అనగానే అక్కడ ఉన్న వైద్య సిబ్బంది మెడికల్ ఆఫీసర్ కలెక్టర్కు బిపి చెక్ చేసి నార్మల్గా ఉందని చెప్పారు. అంతేకాకుండా డాక్టర్ మల్టీ విటమిన్ టాబ్లెట్ కు అందజేశారు.

## ఓ బొజ్జ గణపయ్య నీ బంటు నేనయ్య.

- ఘనంగా పూజలు... వడ్డెర బస్తీలలోని గణేష్ మండపాలను సందర్శించిన.. జరిపేటి జైపాల్.



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 2 సమయం న్యూస్ ,:** పటాన్చెరువు నియోజకవర్గం చిటుకుల గ్రామంలోని వడ్డెర బస్తీలలోని గణేష్ మండపాలను సందర్శించి గణనాథనికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానాన్ని నిర్వహించి గణేష్ కమిటీ భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి రాజేంద్ర. నగేష్ మారప్ప. చిట్కుల గ్రామస్తులు. దస్తగిరి. అభి. ఈశ్వర్,యాదగిరి, కుప్పల స్వామి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## వినాయక పూజ కార్యక్రమం లో కుటుంబ సమేతంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, IPS.



**వికారాబాద్ : సెప్టెంబర్,02-09-25 (సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్లో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఈరోజు తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు విజయవంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా పూర్తి కావడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా నిమజ్జనం సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోతైన నదులు, చెరువుల్లోకి వెళ్ళవద్దని సూచించారు. యువత మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రత్యేకంగా తెలిపినారు. పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల మధ్య సోదరభావాన్ని,ఐక్యతను పెంపొందించడంలో ఈ వేడుకలు ఎంతగానో సహాయపడ్డాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సరోజా, ఆర్ఐ అంజాత్ పాషా, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



**కొడంగల్, సెప్టెంబర్,02.(సమయం న్యూస్):** వ్యవసాయాధికారి రాజరత్నం, కొడంగల్ ఎడిఏ శంకర్ రాథోడ్, కొడంగల్ ఎంఏఓ జి. తులసి మంగళవారం కొడంగల్ మండలంలోని రవులపల్లి, చంద్రకల్, కస్తూరిపల్లి జంక్షన్ చెక్‌పోస్టులను సందర్శించారు. ఈ సందర్భంగా యూరియా మళ్లింపును అరికట్టేందుకు చేపడుతున్న చర్యలను పర్యవేక్షించారు.

రైతులతో సమావేశం..రవులపల్లి గ్రామంలో డిఏఓ రైతులతో సమావేశమై, వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న ప్రస్తుత పథకాలపై అవగాహన కల్పించారు.

ఎరువుల తనిఖీలు అవగాహన..రుద్రారం గ్రామంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసి, రైతులకు నానో యూరియా ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

కొడంగల్,అన్నారం % రావులపల్లి లో ఎరువుల దుకాణాలను పరిశీలించి, పత్తి మరియు కంది పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

రైతులతో ముఖాముఖి చర్చలు...రైతులతో నేరుగా మాట్లాడి పంటల పరిస్థితులను తెలుసుకున్నారు. పంటల నమోదు ప్రక్రియను పరిశీలించి, రైతులను సమయానుకూలంగా నమోదు చేసుకోవాలని ప్రోత్సహించారు.

పంటల నమోదు గడువు...కొడంగల్ క్లస్టర్‌లో పంటల నమోదు ప్రక్రియను సమీక్షించిన డిఏఓ, అన్ని ఎఈఓలకు నవంబర్ 1, 2025లోగా పంటల నమోదు పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సుమ, దేవేందర్, రాజు రాథోడ్ మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు



**వికారాబాద్, సెప్టెంబర్ 2: (సమయం న్యూస్) :** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కళారూపాలు ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి లో పనిచేస్తున్న గారెపాక బిక్షపతి, చింతల స్వప్న లు రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇరువురికి జిల్లా పౌర సంబంధాల అధికారి ఆకుల చెన్నమ్మ, సిబ్బందితోపాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో కళారూపాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంతోపాటు పరిసరాల పరిశుభ్రత, ప్రజల వ్యక్తిగత ఆరోగ్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంటువ్యాధులు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకోవడానికి కళారూపాలు ఎంతగానో దోహద పడ్డాయన్నారు. బదిలీపై వెళ్తున్న కళాకారులు ఆయా జిల్లాలో తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ,సాంస్కృతి కార్యక్రమాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ప్రజల్లో వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ అధికారుల మన్ననలను పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు.

## కొడంగల్ ఎంపీడీఓ కార్యాలయంలో తుది ఓటరు జాబితాను ఎంపీడీఓ ఉషశ్రీ విడుదల చేశారు.

**కొడంగల్, సెప్టెంబర్,02.(సమయం న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా కొడంగల్ మండలం లోని 25 గ్రామ పంచాయతీ లకు సంబందించి వార్డుల వారీగా ఓటర్ల జాబితా ముసాయిదాను మంగళవారం విదుదల చేశారు. గ్రామ పంచాయతీ వార్డు వారిగా ఓటరు జాబితా తయారు చేసి తుది జాబితా గ్రామ పంచాయతీ లలో మరియు మండల ప్రజా పరిషత్ కొడంగల్ మండలం ప్రచురించనైనది. మండలంలోని 25 గ్రామాలలో మొత్తం 222 వార్డులు గలవు అందులో మొత్తం 32205 ఓటర్లు కలరు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జైపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బాల కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## ఆశ్రి సొసైటీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల కిట్ల పంపిణి

- ముఖ్య అతిథులుగా హాజరైన జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి
- 20 కుటుంబాలకు నిత్యావసర కిట్ల పంపిణి



**పటాన్ చెరు, జిన్నారం, సెప్టెంబర్ 2 (సమయం) :** ఆశ్రి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిత్యావసర వస్తువుల కిట్లను జిన్నారం మాజీ జడ్పిటిసి సభ్యులు కొలాన్ బాల్ రెడ్డి పంపిణీ చేశారు. వినాయక నవరాత్రుల పురస్కరించుకొని ఆశ్రి సొసైటీ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ పరిధిలో నివాసం ఉంటున్న 20 కుటుంబాలకు సుమారు మూడు 52,000 రూపాయల విలువైన నిత్యావసర వస్తువుల కిట్లను జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణి చేసారు. ఈ సందర్భంగా కొలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ ఆశ్రి సొసైటీ ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులలో వరుసగా 9 రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోందన్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అదే భక్తి-భావంతో 9 రోజుల పాటు పలు సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రి సొసైటీ ఫౌండర్స్ ప్రపూర్ణ రెడ్డి, రామ్‌కిశోర్ రెడ్డి,నిశాంత్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్స్ టీ.సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు యాదగిరి, రత్నం, బీరప్ప, తదితరులు హాజరైయ్యారు.

## సమస్యల పరిష్కారం కై పోరాటాలు

● ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు




**ఖమ్మం, సెప్టెంబర్ 2: ( సమయం న్యూస్ ) :** అసంఘటిత, సంఘటిత రంగాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు పిలుపునిచ్చారు. మంగళవారం గిరి ప్రసాద్ భవనం లో ఏ ఐ టీ యూ సీ ఖమ్మం జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి –శింగు నర్సింహారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాలు తారాస్థాయికి చేరుతున్న తరుణంలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. పెట్టుబడిదారి –సమాజం చేస్తున్న శ్రమదోపిడీ రూపం మారుస్తూ వస్తుందన్నారు. కార్మికుల శ్రమను దోచే పెట్టుబడిదారులు ప్రస్తుతం పాలకులను అడ్డుపెట్టుకుని పని గంటలు పెంచుతూ శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలే కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ విధానాలను తీసుకువచ్చి సంఘటిత రంగంలో అసంఘటిత రంగాన్ని సృష్టిస్తున్నారన్నారు. రాష్ట్ర కార్యవర్గ –సభ్యులు బిజి క్లెమెంట్ మాట్లాడుతూ బోనస్లు, రాయల్టీలు, డివిడెండ్స్ సంగతి తర్వాత ముందు నెల నెల జీతాలు –ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, పేరబోయిన మోహన్రావు, కార్యదర్శులు గుండపొంగు –మల్లేష్, ఎండి జాకీరుద్దీన్ పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ఇండియా అందించే సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ సుధీర్




**వికారాబాద్, సెప్టెంబర్ 2:(సమయం న్యూస్):** ంగళవారం నవాబ్ పేట్ మండలం అర్కతల గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల రైతులకు, ప్రజలకు ఎస్బిఐ అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం కేవలం రూ.436లు చెల్లించి రూ.2 లక్షల జీవిత బీమా రక్షణ పొందవచ్చని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా వారిక ప్రీమియం రూ.20తో 2 లక్షల బీమా సదుపాయం అందుతుందని అన్నారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా అతి తక్కువ పెట్టుబడితో వృద్ధాప్యంలో అత్యధిక ప్రయోజ నాలు పొందవచ్చని తెలిపారు. పంట రుణాలు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు మరియు రీకెవైసి సేవలను ఎస్బిఐ అందించడం జరుగుతుందని వారు తెలిపారు. అవగాహన సదస్సులో ఆర్బిఐ ఎజిఎం తాన్య శర్మ, డీజీఎంలు కుమార్ రోహిత్, సతీష్ కుమార్ జనరల్ మేనేజర్, వికారాబాద్ రీజియన్ ఎజిఎం నితిన్ కుమార్, రమ్య, ఎల్డిఎం యాదగిరి, ఎంపిడిఓ,అనురాధ ఎజిఎం ఎస్ఎల్బిసి శ్రీహరి నవాబ్పేట బ్రాంచ్ మేనేజర్ అరుణ్ కుమార్ లత్కో, పాల్గొన్నారు.

## జిల్లాకు వచ్చిన యూరియాను అన్ని మండలాలకు అవసరం బట్టి సరఫరా చేయాలి

● జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి.. వ్యవసాయ అధికారులను ఆదేశించారు.



**హైదరాబాద్ సెప్టెంబర్2( సమయం న్యూస్). :** జడ్చర్ల శాసన సభ్యులు జె.అనిరుధ్ రెడ్డి తో కలిసి జడ్చర్ల రైల్వేస్టేషన్ గూడ్స్ షెడ్ కు వచ్చిన యూరియా రేక్ ను పరిశీలించారు.

మహబూబ్ నగర్,నాగర్ కర్నూల్,నారాయణ పేట జిల్లాలకు కలిపి 1500 మెట్రిక్ టన్నులు యూరియా రేక్ వచ్చిందని తెలిపారు. ఇందులో మహబూబ్ నగర్ కు 550 మెట్రిక్ టన్నులు,నాగర్ కర్నూల్ కు 650 మెట్రిక్ టన్నులు,నారాయణ పేటకు 300 మెట్రిక్ టన్నుల యూరియా జడ్చర్ల రైల్వేస్టేషన్ గూడ్స్ షెడ్ కు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. మహబూబ్ నగర్ కు వచ్చిన 550 మెట్రిక్ టన్నుల యూరియాను అన్ని మండలాలకు అవసరం బట్టి సరఫరా చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

కల్జెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్, మండల వ్యవసాయ అధికారి గోపినాథ్ తదితరులు ఉన్నారు

# రేపు జరగబోయే ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

- ఎస్పీ రోహిత్ రాజు




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 2: ( సమయం న్యూస్)**

రేపు జరగబోయే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజువెల్లడించారు. చంద్రుగొండ .చంద్రుగొండ మండలంలో రేపు జరగబోయే కార్యక్రమానికి బందోబస్తు విధులు నిర్వర్తించడానికి విచ్చేసిన అధికారులు , సిబ్బందితో చంద్రుగొండలోని లక్ష్య గార్డెన్స్ లో సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సూచనలను చేశారు. సుమారుగా 1200 మంది పోలీసులతో ముఖ్యమంత్రి పర్యటనకు బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు,సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో బాధ్యతగా విధులు నిర్వర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై ముందస్తుగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమావేశానికి హాజరయ్యే ప్రజలు,ప్రజాప్రతినిధులు పోలీసు వారికి సహకరించాలని కోరారు. రేపు ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు వియం బంజర నుండి కొత్తగూడెం వైపుకు వెళ్లే వాహనాలు కల్లూరు,తల్లాడ,ఏన్కూర్ , జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం వైపు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా కొత్తగూడెం నుండి వి ఎం బంజర వైపు ప్రయాణించే ప్రయాణికులు ఏన్కూర్,తల్లాడ , కల్లూరు మీదుగా వెళ్లాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ట్రాఫిక్ సమస్యలు కలగకుండా పోలీసు లు చేపట్టిన ట్రాఫిక్ డైవర్షన్ ను పాటించి,వాహనదారులు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పటాన్ చెరులో బీఆర్ఎస్ నిరసన కార్యక్రమం



**పటాన్ చెరు, సెప్టెంబర్ 2,(సమయం) :** పటాన్ చెరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిరసన కార్యక్రమం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి అప్పగించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా ఈ ఆందోళన చేపట్టారు. పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగింది. నల్ల బ్యాడ్జీలు ధరించి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవనాడి లాంటిదని, ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల లక్షల ఎకరాలు సాగునీరు పొందుతున్నాయని గుర్తుచేశారు. అయితే, ప్రాజెక్టును రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐ విచారణకు అప్పగించడం తగదని విమర్శించారు. ప్రజల ప్రయోజనాలను పక్కన పెట్టి, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మాదిరి పృథ్వీరాజ్, సురేందర్ గౌడ్, మాణిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు టీ. సాయికిరణ్ రెడ్డి, బీరప్ప యాదవ్, వి. శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీ అరూర్ రత్నం, మాజీ వార్డుమెంబెర్ కృష్ణ యాదవ్, మైలారం యాదగిరి తదితరులు హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతులకు అండగా నిలిచిందని, దీన్ని రాజకీయ కోణంలో చూడడం ప్రజల పట్ల అన్యాయం అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన ఈ ప్రాజెక్టు వల్ల అనేక ప్రాంతాలు అభివృద్ధి చెందాయని, కానీ ప్రస్తుత ప్రభుత్వం కేవలం విమర్శలతోనే పరిమితమైందని మండిపడ్డారు. రైతుల భవిష్యత్తు, సాగునీటి అవసరాలు, తాగునీటి సమస్యలను పక్కనబెట్టి కేవలం కక్షసాధనలో నిమగ్నమైందని ఆరోపించారు. ప్రజలకు మేలు చేసే ప్రాజెక్టులపై కుట్రలు చేసే కాంగ్రెస్ ను ఎదుర్కొనడానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని నేతలు స్పష్టం చేశారు. తెలంగాణ కోసం తమ పార్టీ ఎంత కృషి చేసిందో గుర్తు చేస్తూ, అభివృద్ధి పనులపై అడ్డంకులు సృష్టించే ప్రతి చర్యకు ప్రజల ముందే సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

## ఆనాటి నుండి అనుకున్నదే నిజమయింది..

● బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెండ్..



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 2 సమయం న్యూస్,:** ఒకే కుటుంబంలో చిచ్చు పెట్టుకున్న కుటుంబాలే అందరూ ఊహించినట్లే బీఆర్ఎస్ అధిష్టానం ఎమ్మెల్సీ కవితకు షాకిచ్చింది. పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున పార్టీ అధిష్టానం ఈ విషయాన్నీ తీవ్రంగా పరిగణిస్తున్నది. ఈ నేపథ్యంలోనే కవితను తక్షణం పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ పార్టీ అధ్యక్షులు కే. చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకున్నారు’ అని ప్రకటనలో పేర్కొన్నారు.

ఇదిలా ఉంటే కాళేశ్వరం కేసులో రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ ఎంక్వయిరీ వేయడంపై నిన్న కవిత మీడియాతో మాట్లాడారు. కేసీఆర్‌కు మరక అంటించడంలో హరీష్ రావు, సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని ఆరోపించారు. హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి వల్లే నా తండ్రి కేసీఆర్ చిక్కుకున్నారని అన్నారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అంతేకాదు.. గతంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపైనా కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇవాళ ఆమెపై వేటు వేశారు.


# ఒక్క సిసి కెమెరా వంద మందితో సమానం

● సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు
● దౌల్తాబాద్ మండల కేంద్రంలో 16 సీసీ కెమెరాలు ఏర్పాటు
● సిద్దిపేట కమిషనర్ అనురాధ



**రాయపోల్,సెప్టెంబర్ 2:** ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, నేరాల నియంత్రణ, నేర పరిశోధనలో ముఖ్యపాత్ర పోషిస్తాయని సిద్దిపేట కమిషనర్ బి. అనురాధ అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో 16 సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చని, నేర రహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని అన్నారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ఇండ్లలో, కాలనీలలో, గ్రామాలలో నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని తెలిపారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అందుకు గ్రామస్తులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జియో ట్యాగింగ్ ద్వారా సిద్ధిపేట కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేసిన తర్వాత హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు చేయడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా షాప్ లో యజమానులు కెమెరాలు ఏర్పాటు చేసుకొని ఒక కెమెరా రోడ్డు వైపు పెట్టుకోవాలని సూచించారు. వ్యాపారస్తులు ఎన్నో లక్షల డబ్బులు ఖర్చు పెట్టి షాపులు పెడతారు కానీ సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగిన నేరస్తులను పట్టుకోవడం సులభతరం అవుతుందన్నారు. మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ విద్యార్థినిలకు స్పోర్ట్స్ డ్రెస్ లను కమిషనర్ చేతుల మీదుగా అందజేశారు. బస్టాండ్ ఆవరణలో పిచ్చి మొక్కలను తీసివేసి లైటింగ్ చేయించిన ఎస్ఐని అభినందించారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో కాసేపు సరదాగా గడిపి వారికి అందిస్తున్న ఫుడ్ మెనూ అడిగి తెలుసుకున్నారు. వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనందోత్సవాల మధ్య వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్వహించాలని యూత్ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నర్సింలు, తొగుట సిఐ లతీఫ్, ఎస్సైలు అరుణ్ కుమార్, రవికాంతరావు, వ్యాపారస్తులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...


# టీ20లకు మిచెల్ స్టార్క్ రిటైర్మెంట్




ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ఆస్ట్రేలియా వచ్చే ఏడాది టెస్ట్ క్రికెట్ లో బిజీ షెడ్యూల్ ను కలిగి ఉంది. ఇందులో బంగ్లాదేశ్ తో టీ20 సిరీస్, దక్షిణాఫ్రికా టూర్, న్యూజిలాండ్ తో 4 మ్యాచ్ ల సిరీస్ ఉన్నాయి. ఆస్ట్రేలియా జనవరి 2027 లో భారత్ లో 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ఆడనుంది, ఇది ICC ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ పరంగా చాలా కీలకం. తరువాత, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వేలలో ODI ప్రపంచ కప్ 2027 నిర్వహిస్తున్నారు. ఇందులో ఆస్ట్రేలియా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ గా బరిలోకి దిగుతుంది. టెస్ట్, వన్డేలకు అధిక ప్రాధాన్యతనిస్తూ స్టార్క్ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. మిచెల్ స్టార్క్ మాట్లాడుతూ.. "భారత క్రికెట్ జట్టుతో టెస్ట్ సిరీస్, యాషెస్, తరువాత 2027 ODI ప్రపంచ కప్. ఈ టోర్నమెంట్లలో నన్ను నేను ఫిట్ గా ఉంచుకోవడానికి, అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ఇది సరైన నిర్ణయం అని నేను భావిస్తున్నాను. 2026 లో జరిగే టీ20 ప్రపంచ కప్ కోసం కొత్త బౌలింగ్ విభాగం సిద్ధం కావడానికి తగినంత సమయం ఇస్తుందని' పేర్కొన్నాడు. కీలక నిర్ణయం తీసుకున్నాడు. టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌కు మిచెల్ స్టార్క్ రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత్ టెస్ట్ టూర్, యాషెస్ సిరీస్, 2027 ODI ప్రపంచ కప్ లను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు 35 ఏళ్ల స్టార్క్ తెలిపాడు. అతను జూన్, 2024 లో భారత్ తో చివరి టీ20 మ్యాచ్ ఆడాడు.స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ మాట్లాడుతూ.. "ఎల్లప్పుడూ టెస్ట్ క్రికెట్ నా మొదటి ప్రాధాన్యత. నేను ఆస్ట్రేలియా తరపున ఆడిన ప్రతి టీ20 మ్యాచ్ లో ప్రతి నిమిషాన్ని ఆనందించాను. 2021 ప్రపంచ కప్ లో ఆసీస్ టైటిల్ గెలిచింది. మా జట్టు అద్భుతంగా ఉంది. ఆ సమయాన్ని మేం ఆస్వాదించాం. చాలా సరదాగా గడిపాం" అని తెలిపాడు.

# ఆసియా కప్‌లో నంబర్ వన్‌గా సూర్యకుమార్ యాదవ్..

సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. అంతకు ముందు సూర్యకుమార్ యాదవ్ నంబర్ వన్ అయ్యే ఛాన్స్ ఉంది. 2025 ఆసియా కప్ సందర్భంగా టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో సహా మొత్తం ఏడుగురు ఆటగాళ్లను ఓడించే అవకాశం ఉంది. టీ20 ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్ రేసు ఇది. ఇందులో సూర్యకుమార్ యాదవ్ నంబర్ 1 కావడానికి కొన్ని అడుగుల దూరంలో ఉన్నాడు.పురుషుల టీ20 ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్తాన్ బ్యాట్స్‌మన్ నజీబుల్లా జద్రాన్ అత్యధిక సిక్సర్లు (13) బాదాడు. ఈ ఆటగాడు 8 మ్యాచ్‌ల్లో 35.20 సగటుతో 176 పరుగులు కూడా చేశాడు. ఆసియా కప్‌లో భారత్ తరపున రోహిత్ శర్మ అత్యధిక సిక్సర్లు బాదాడు. రోహిత్ 9 మ్యాచ్‌ల్లో 12 సిక్సర్లు బాదాడు. అతని తర్వాత 10 మ్యాచ్‌ల్లో 11 సిక్సర్లు బాదిన విరాట్ కోహ్లీ వచ్చాడు. టీం ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం 8వ స్థానంలో ఉన్నాడు. 5 మ్యాచ్‌ల్లో 8 సిక్సర్లు బాదాడు. రాబోయే ఆసియా కప్‌లో అతను సులభంగా నంబర్ వన్ అవ్వగలడు. రాబోయే ఆసియా కప్‌లో సూర్యకుమార్ యాదవ్ కేవలం 6 సిక్సర్లు మాత్రమే కొట్టాలి. అతను నంబర్ 1 అవుతాడు. అయితే, అతని పోరాటం 12 సిక్సర్లు కొట్టి రెండవ స్థానంలో ఉన్న రహ్మానుల్లా గుర్బాజ్‌తో ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్లు ఆసియా కప్‌లో ఆడుతున్నారు. నజీబుల్లా జద్రాన్‌కు ఆసియా కప్ కోసం ఆఫ్ఘన్ జట్టులో స్థానం లభించలేదు. కాబట్టి, సూర్య పోరాటం నేరుగా రహ్మానుల్లా గుర్బాజ్‌తో ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్లు లాంగ్ షాట్లు ఆడటానికి ప్రసిద్ధి చెందారు.చాలా కాలం తర్వాత తిరిగి వస్తున్నందున సూర్యకుమార్ యాదవ్‌కు ఆసియా కప్ కీలక టోర్నమెంట్. ఐపీఎల్ సమయంలో సూర్యకుమార్ యాదవ్ స్పోర్ట్స్ హెర్నియాతో బాధపడ్డాడు. ఆ తర్వాత జర్మనీలో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. సూర్య తన పూర్తి సామర్థ్యంతో ఆడితే, ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టడం అతనికి కష్టం కాదు.




# హుక్కా తాగే వాళ్లకే ధోనీ జట్టులో చోటు

## ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై ఎప్పుడో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్ళీ వైరల్ అవుతున్నాయి. తన కెరీర్ పతనం వెనుక ధోనీ హస్తం ఉందని పఠాన్ చేసిన వ్యాఖ్యలు క్రికెట్ అభిమానుల మధ్య చర్చకు దారితీస్తున్నాయి. పఠాన్ ధోనీ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆయన వ్యాఖ్యలు ధోనీని ఉద్దేశించే అన్నాడని స్పష్టంగా తెలుస్తోంది.2009లో శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో ఇర్ఫాన్ పఠాన్, తన సోదరుడు యూసుఫ్ పఠాన్‌తో కలిసి జట్టుకు ఒక విజయాన్ని అందించారు. ఆ మ్యాచ్‌లో 28 బంతుల్లో 60 పరుగులు చేయాల్సిన పరిస్థితుల్లో అద్భుతమైన ప్రదర్శన చేసి జట్టును గెలిపించారు. అలాంటి కీలక మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన తర్వాత కూడా పఠాన్‌ను జట్టు నుంచి తొలగించారు. ఈ విషయంపై ఆయన అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌ను అడిగారు. కిర్‌స్టెన్ రెండు కారణాలు చెప్పారని పఠాన్ వెల్లడించాడు.కొన్ని విషయాలు నా చేతుల్లో లేవు" అని కిర్‌స్టెన్ చెప్పారని, తుది జట్టు ఎంపిక కెప్టెన్ చేతుల్లో ఉంటుందని పఠాన్ అన్నాడు. ఆ సమయంలో కెప్టెన్‌గా ధోనీ ఉన్నారని, కాబట్టి నిర్ణయం ధోనీదే అని పరోక్షంగా పేర్కొన్నాడు.జట్టుకు ఏడవ స్థానంలో బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అవసరమని జట్టు భావిస్తోందని కిర్‌స్టెన్ చెప్పారని పఠాన్ తెలిపాడు. తన సోదరుడు యూసుఫ్ పఠాన్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కాగా, తాను బౌలింగ్ ఆల్‌రౌండర్‌నని, అందుకే జట్టులో ఇద్దరిలో ఒకరికే అవకాశం ఉందని పఠాన్ వివరించారు. ఈ వ్యాఖ్యలతో పాటు, ఇర్ఫాన్ పఠాన్ ఒక



కీలకమైన వాక్యాన్ని జోడించారు. "ఎవరి గదిలోనో హుక్కా ఏర్పాటు చేయడం, దాని గురించి మాట్లాడటం నాకు అలవాటు లేదు. ఈ విషయం అందరికీ తెలుసు." అని అన్నారు. ఈ వ్యాఖ్యలు ధోనీని లక్ష్యంగా చేసుకుని చేసినట్లుగా భావిస్తున్నారు. ఎందుకంటే, గతంలో ధోనీ హుక్కా తాగుతున్న వీడియోలు వైరల్ అయిన సందర్భాలు ఉన్నాయి. అలాగే,




ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ జార్జ్ బెయిలీ కూడా ఒక ఇంటర్వ్యూలో ధోనీ సహచర ఆటగాళ్లతో అప్పుడప్పుడు హుక్కా తాగుతారని తెలిపారు. ఈ నేపథ్యంలో, హుక్కా తాగే ఆటగాళ్లకే ధోనీ జట్టులో ప్రాధాన్యత ఇచ్చేవారనే ప్రచారం కూడా సోషల్ మీడియాలో ఊపందుకుంది. ఈ వ్యాఖ్యల వల్ల ఇర్ఫాన్ పఠాన్ కెరీర్ అద్భుతంగా ఉన్న సమయంలోనే ముగిసిపోయిందని, మంచి ప్రదర్శన చేసినా జట్టులో చోటు దక్కలేదని అభిమానులు అంటున్నారు. పఠాన్ 2003లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టి, 2007 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును కూడా గెలుచుకున్నారు. కానీ, 2009 తర్వాత అతని కెరీర్ క్రమంగా క్షీణించి, 2020లో రిటైర్మెంట్ ప్రకటించారు. ఈ పాత వ్యాఖ్యలు ఇప్పుడు తిరిగి వైరల్ కావడంతో క్రికెట్ వర్గాల్లో మళ్ళీ చర్చ మొదలైంది. సౌరవ్ గంగూలీ కెప్టెన్సీలో టీమిండియా తరఫున అరంగేట్రం చేసిన ఇర్ఫాన్ పఠాన్ 29 టెస్టులు, 120 వన్డేలు, 24 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 2007 టీ20 ప్రపంచ కప్ గెలవడంలో ఇర్ఫాన్ పఠాన్ కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత భారత టీ20 జట్టులో అతనికి పెద్దగా అవకాశం రాలేదు.

## టీమ్‌ఇండియా స్పాన్సర్ బిడ్డింగ్ రూల్స్



బీసీసీఐ జెర్సీ స్పాన్సర్‌గా ఫాంటసీ గేమింగ్ డ్రీమ్ 11 ఇటీవల తప్పుకోవడంతో, ప్రస్తుతం కొత్త స్పాన్సర్‌ను వెతుక్కునే పనిలో పడింది. ఈ నేపథ్యంలో నేమంగళవారం స్పాన్సర్ షిప్ కోసం బిడ్డింగ్ ప్రక్రియను కూడా ప్రారంభించింది. అలాగే ఇందుకోసం కొన్ని మార్గదర్శకాలను జారీ చేస్తూ, ఆసక్తి ఉన్న కంపెనీల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రకటన చేసింది. పైన పేర్కొన్న నిబంధనలు, షరతులకు ఆయా కంపెనీలు లోబడి ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. అలాగే కంపెనీలు తమ దరఖాస్తులను సమర్పించడానికి సెప్టెంబర్ 16 వరకు అవకాశాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొంది కాగా, 2023లో డ్రీమ్ 11 టీమ్‌ఇటండియా జెర్సీ స్పాన్సర్‌గా హక్కులు దక్కించుకుంది. దాదాపు రూ.350 కోట్ల ఒప్పందంతో 2026 మార్చి వరకు స్పాన్సర్?గా కొనసాగేందుకు అగ్రిమెంట్ కుదిరింది. కానీ, రీసెంట్?గా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2025 ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్? చట్టం కారణంగా డ్రీమ్ 11 అగ్రిమెంట్ నుంచి తప్పుకుంది. అయితే లీగల్ కారణాల వల్లే తప్పుకున్నందున బీసీసీఐ కూడా డ్రీమ్ 11కు ఎలాంటి జరిమానా విధించలేదని తెలిసింది.ఇక తాజాగా డ్రీమ్ 11 తప్పుకోవడంతో ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు దేశంలోని పలు పెద్ద పెద్ద కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. జెరోధా, ఏంజెల్ వన్, గ్రో వంటి ఫిన్‌టెక్ సంస్థలు తమ వ్యాపారన్ని విస్తరించుకునేందుకు స్పాన్సర్‌షిప్ బిడ్డింగ్ రేసులోకి వచ్చే అవకాశం ఉంది. వీటితోపాటు అదానీ గ్రూప్‌లు కూడా బిడ్డింగ్??లో పాల్గొనే ఛాన్స్ ఉంది. అలాగే అదానీ సంస్థలు ఇప్పటికే ఐపీఎల్, డబ్ల్యూపీఎల్ లీగ్?ల్లో పెట్టుబడులు పెట్టాయి. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా తమ బ్రాండ్? పేరు వినిపించేలా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు.అయితే ఈ బిడ్డింగ్ ప్రాసెస్? జరగానికి కాస్త టైమ్ పడుతుంది. దీంతో 2025 ఆసియ్ కప్?లో టీమ్‌ఇండియా స్పాన్సర్?షిప్ లేకుండానే బరిలోకి దిగుతుంది. ఈ టోర్నీ సెప్టెంబర్ 09న ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో టోర్నీ కోసమే తాత్కాలిక స్పాన్సర్ వచ్చే అవకాశం లేకపోలేదు.

## గిల్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసల జల్లు

టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత క్రికెట్‌లో మోస్ట్ స్టైలిష్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ అని అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్ పర్యటన అనంతరం టీమిండియా నెల రోజుల పాటు విశ్రాంతి దొరికింది. ఆసియా కప్ 2025తోనే టీమిండియా మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనుంది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఈ టోర్నీ ప్రారంభం కానుండగా.. విశ్రాంతి సమయాన్ని ఆటగాళ్లతో పాటు కోచ్‌లు ఆస్వాదిస్తున్నారు. తాజాగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లోని ఓ మ్యాచ్‌కు గౌతమ్ గంభీర్ హాజరయ్యాడు. ఈ సందర్భంగా అతను రాపిడ్ ఫైర్ క్వశ్చన్ రౌండ్‌లో పాల్గొన్నాడు. శుభ్‌మన్ గిల్‌ను మోస్ట్ స్టైలిష్ బ్యాటర్‌గా పేర్కొన్నాడు. క్లచ్‌గా సచిన్ టెండూల్కర్, స్పీడ్‌కు జస్‌ప్రీత్ బుమ్రా, దేశీబాయ్‌గా విరాట్ కోహ్లీ, గోల్డెన్ ఆర్మ్‌గా నితీశ్ రాణా, మిస్టర్ కన్‌స్టిస్టెంట్‌గా రాహుల్ ద్రవిడ్, రన్ మెషీన్‌గా లక్ష్మణ్, మోస్ట్ ఫన్నీ ప్లేయర్‌గా రిషభ్ పంత్ పేర్లను సూచించాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌గా జహీర్ ఖాన్ పేరు పేర్కొన్నాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌గా బుమ్రాను ఎంచుకోవాలని ఉన్నా.. అతనికి స్పీడ్ ట్యాగ్ ఇచ్చానని తెలిపాడు. టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మకు గంభీర్ ఎలాంటి ట్యాగ్ ఇవ్వకపోవడం గమనార్హం. గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో టీమిండియా మిశ్రమ ఫలితాలను ఎదుర్కొంది. టెస్ట్‌ల్లో ఘోర పరాజయాలు చవిచూసిన టీమిండియా.. ఛాంపియన్స్ ట్రోఫీలో మాత్రం ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు ఆసియా కప్ 2025లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. ఆసియా కప్‌లో విజేతగా నిలిస్తే ఎలాంటి మార్పులు లేకుండా ఆ జట్టునే టీ20 ప్రపంచకప్ 2026కు సిద్ధం చేయనున్నారు. గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత సీనియర్ ఆటగాళ్లు ఒక్కొక్కరుగా జట్టు నుంచి నిష్క్రమిస్తున్నారు. ముందుగా రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోగా.. రోహిత్, కోహ్లీ వారం వ్యవధిలోనే టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు.




## చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్

అఫ్ఘానిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ సంచలనం సృష్టించాడు. తాజాగా పాకిస్థాన్, యూఏఈతో జరుగుతున్న ట్రై సిరీస్?లో రషీద్ వరల్డ్ రికార్డు కొట్టాడు. తాజాగా యూఏఈతో జరిగిన మ్యాచ్?లో 3 వికెట్లు పడగొట్టాడు. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్?గా రషీద్ ఖాన్ చరిత్ర సృష్టించాడు. తాజా మ్యాచ్?లో 3 వికెట్లతో రషీద్.. 165 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. దీంతో ఇంటర్నేషనల్ టీ20లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. 2015లో అరంగేట్రం చేసిన రషీద్ ఇప్పటిపరకు 98 మ్యాచ్?ల్లో ఆడాడు. ఇందులో 6.07 ఎకనమీతో 165 వికెట్లు నేల కూల్చాడు. ఈ క్రమంలోనే న్యూజిలాండ్ స్టార్ పేసర్ టిమ్ సౌథీ 164 వికెట్లను అధిగమించాడు. 126 మ్యాచ్?ల్లో 164 వికెట్లు పడగొట్టాడు. కాగా, 2025 ఆసియా కప్‌కు సన్నాహకంగా అఫ్గాన్, పాకిస్థాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్లు ముక్కోణపు సిరీస్ ఆడుతున్నాయి. టోర్నమెంట్‌లో మూడవ జట్టు యుఏఈ. సోమవారం ఆతిథ్య జట్టుతో జరిగిన మ్యాచ్?లో రషీద్ ప్రపంచ రికార్డులో తన పేరును నమోదు చేసుకున్నాడు. ఈ మ్యాచ్?లో యూఏఈని ఓడించడంలో అతడు బంతితో కీలక పాత్ర పోషించాడు. తన నాలుదు ఓవర్ల కోటాలో 21 పరుగులిచ్చి, మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలోనే మూడో వికెట్‌తో, రషీద్ అదుదైన ఘనత సాధించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 188 పరుగులు చేసింది. సెదికుల్లా ఆతల్ (54 పరుగులు), ఇబ్రహీం జర్దాన్ (63 పరుగులు) హాఫ్ సెంచరీలు చేశారు. అజ్మతుల్లా (20), కరిమ్ జనద్ (23) నాటౌట్ చివర్లో మెరుపులు మెరిపించారు. అనంతరం 189 ఛేదనలో దిగిన యూఏఈ, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 150 పరుగులకు పరిమితం అయ్యింది. దీంతో 38 పరుగుల తేడాతో అఫ్గాన్ మ్యాచ్‌లో విజయం సాధించింది.

## రోహిత్ శర్మ రికార్డును బద్దలుకొట్టిన మహ్మద్ వసీం

ఆసియా కప్‌నకు ముందు యుఏఈ టీ20 కెప్టెన్ మహ్మద్ వసీం అద్భుతంగా రాణించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతోన్న ట్రై-సిరీస్ మ్యాచ్‌లో ఈ కుడిచేతి వాటం బ్యాటర్ 37 బంతుల్లో 67 పరుగులు చేసి 6 సిక్సర్లు బాదాడు. దీంతో రోహిత్ శర్మ రికార్డును కూడా బద్దలు కొట్టాడు.అంతర్జాతీయ టీ20లో అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్‌గా మహ్మద్ వసీం నిలిచాడు. కెప్టెన్‌గా, అతని బ్యాట్ నుంచి 110 సిక్సర్లు వచ్చాయి. ఇది ప్రపంచ రికార్డు.టీ20 కెప్టెన్‌గా 105 సిక్సర్లు కొట్టిన రోహిత్ శర్మను మహ్మద్ వసీం అధిగమించాడు. టీ20 కెప్టెన్‌గా 100 కంటే ఎక్కువ సిక్సర్లు కొట్టిన ఆటగాళ్లు ఈ ఇద్దరు మాత్రమే.ముహమ్మద్ వసీం టీ20ల్లో అద్భుతమైన రికార్డును కలిగి ఉన్నాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 80 మ్యాచ్‌ల్లో 38 కంటే ఎక్కువ సగటుతో 2859 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ కూడా 150 కంటే ఎక్కువ. వసీం %u%20 ఇంటర్నేషనల్‌లో 3 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు చేశాడు.ముహమ్మద్ వసీం పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో జన్మించాడు. 16 సంవత్సరాల వయస్సు వరకు, ఈ ఆటగాడు పంజాబ్‌లోని మియాన్ చన్ను వీధుల్లో టేప్ బాల్ క్రికెట్ ఆడేవాడు. ఆ తర్వాత, 2017 సంవత్సరంలో, అతను యూఏఈకి వెళ్లాడు. అక్కడ అతను సేల్స్‌మ్యాన్‌గా పనిచేయడం ప్రారంభించాడు. క్లబ్ క్రికెట్ కూడా ఆడాడు. అతని ప్రతిభను ముదస్సర్ అలీ గుర్తించాడు. వసీంకు రెసిడెన్సీ వీసా కూడా లభించింది. 2023 సంవత్సరంలో, ఈ ఆటగాడు యూఏఈకి టీ20 కెప్టెన్ అయ్యాడు. అదే సంవత్సరంలో ఒక క్యాలెండర్ సంవత్సరంలో 100 సిక్సర్లు కొట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు.

# 'ఓజి' బర్త్ డే గ్లింప్స్.. ఇది లవ్ ఓమీ!

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, యువ దర్శకుడు సుజీత్ కాంబినేషన్‌లో వస్తున్న మాస్ యాక్షన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా ఓజి పట్ల అభిమానుల్లో అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ పాన్ ఇండియా లెవెల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే పోస్టర్లు, గ్లింప్స్, పాటలు సినిమాపై హైప్‌ను రెట్టింపు చేశాయి. పవన్ బర్త్‌డే స్పెషల్‌గా మేకర్స్ ఇంకో పెద్ద ట్రీట్ అందించారు. సాధారణంగా ఇలాంటి స్పెషల్ గ్లింప్స్ అన్నీ హీరో సైడ్ నుంచి రావడం మనం చూసే అంశం. కానీ ఈసారి ఓజి మేకర్స్ కొంచెం డిఫరెంట్‌గా ప్లాన్ చేశారు. విలన్ పాత్రలో నటిస్తున్న బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ సైడ్ నుంచి గ్లింప్స్‌ను రిలీజ్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ క్రియేటివ్ మూవ్ ఫ్యాన్స్‌కే కాదు, సినిమా లుక్స్‌పై ఆసక్తి చూపుతున్న సినీప్రియులందరినీ ఆకట్టుకుంది. ఇమ్రాన్ హష్మీ స్క్రీన్ ప్రెజెన్స్ ఈ గ్లింప్స్‌లో మాస్ అట్రాక్షన్‌గా నిలిచింది. పవన్‌కు సరితూగే స్ట్రాంగ్ విలన్‌గా ఆయనను చూపించడంలో దర్శకుడు సుజీత్ విజయం సాధించేలా ఉన్నాడు. లుక్స్, బాడీ లాంగ్వేజ్, బిల్డప్ సీన్స్ అన్నీ కలిపి ఇమ్రాన్ నిజంగా పర్ఫెక్ట్ విలన్ మెటీరియల్ అని చెప్పించేశాయి. లాస్ట్‌లో పవన్ తో కనిపించిన సీక్వెన్స్ మాత్రం మ్యాడ్ లెవెల్ ట్రీట్‌గా నిలిచింది. ఫ్యాన్స్ ఇప్పటికే ఈ లుక్‌పై సోషల్ మీడియాలో ఫుల్ ఎక్సైట్మెంట్ వ్యక్తం చేస్తున్నారు.. ఇక ఈ గ్లింప్స్‌లో మరో హీరో థమన్. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మొత్తం వీడియోకి కొత్త లెవెల్ ఇచ్చింది. సౌండ్ ఎఫెక్ట్, మ్యూజిక్ టెంపో, ఎలివేషన్ సౌండ్స్ అన్నీ వేరే ఫీల్ క్రియేట్ చేశాయి. ఇప్పటివరకు థమన్ ఇచ్చిన స్కోర్స్‌తో పోలిస్తే ఇది ఫ్రెష్‌గా, డిఫరెంట్‌గా అనిపిస్తుందని సినీ వర్గాలు కామెంట్ చేస్తున్నాయి. ఓజి లో ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, ప్రకాశ్ రాజ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. బాలీవుడ్ విలన్ ఇమ్రాన్ హష్మీ ఎంట్రీతో సినిమాకు పాన్ ఇండియా హైప్ డబుల్ అయింది. ముంబై బ్యాక్‌డ్రాప్‌లో సాగుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని టీమ్ చెబుతోంది. సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానున్న ఓజి ఓవర్సీస్‌లో కూడా రికార్డు స్థాయిలో రిలీజ్ అవుతోంది.



# మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి

## నటి కృతి సనన్ వెల్లడి

హీరోయిన్ కృతి సనన్ మరో ఘనత సాధించారు. 'ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్' ఇండియాకు లింగ సమానత్వ గౌరవ రాయబారిగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో లింగ వివక్షపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో హీరోలకు ఉన్నన్ని సౌకర్యాలు హీరోయిన్‌లకు ఉండవని ఆమె తెలిపారు. సౌకర్యాల విషయంలోనే కాదు.. నటీనటులను గౌరవించడంలోనూ అసమానత చూపుతారు. హీరోలకు పెద్దకార్లు, విలాసవంతమైన గదులు కేటాయిస్తారు. ఇది చాలా చిన్న విషయాలే కావచ్చు. కానీ, అలా ఎందుకు చేస్తారని బాధపడతాను. కేవలం కార్లు, సౌకర్యాల గురించే కాదు మహిళలను తక్కువ చేసి చూడడం గురించి నేను మాట్లాడుతున్నాను. హీరోలతో సమానమైన గౌరవానికి మేం కూడా అర్హులమే. షూటింగ్ విషయంలోనూ ఇలానే జరుగుతుంది. హీరోలు సెట్స్‌కు ఆలస్యంగా వస్తారు. కానీ, హీరోయిన్లు మాత్రం -టైం కంటే ముందే వెళ్లి వారి కోసం ఎదురుచూస్తూ ఉండాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు నన్ను ముందే సెట్స్‌కు రావాలని పిలుస్తారు. హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు. ఇలాంటి ఆలోచనా విధానంలోనే మార్పు రావాలని కృతిసనన్ అభిప్రాయపడ్డారు. ఇక తన తల్లి గురించి కృతి కొన్ని విషయాలను ప్రస్తావించారు. ఆమె ఎంతో కష్టపడి ఉన్నతస్థాయికి వచ్చినట్లు- తెలిపారు. మా అమ్మ పెరిగిన వాతావరణంలో పురుషులను ఎక్కువగా గౌరవించేవారు. మహిళలు అంటే కేవలం వంట గదికే పరిమితం అని భావించేవారు. ఈత, నృత్యం నేర్చుకోవాలని ఆమె అప్పట్లో ఎన్నో కలలు కన్నది.. కానీ, కుదర్లేదు. చదువు కోసం పోరాటం చేసింది. ఇప్పుడు ఆమె ప్రొఫెసర్. ఆ పోరాటస్ఫూర్తితోనే నన్ను, నా సోదరిని పెంచింది. మాకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా స్వేచ్ఛనిచ్చిందఅని తెలిపారు. మార్పు ముందు ఇంట్లో నుంచే ప్రారంభం కావాలని కృతి అన్నారు.



# పవన్ బర్త్‌డే సందర్భంగా అభినందనలు

## అన్న చిరుతో సహా సినీ ప్రముఖులు విషెష్

పవర్‌స్టార్‌గా సినీ రంగంలో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకొని.. ఉప ముఖ్యమంత్రిగా ప్రజా సేవలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు పవన్ కల్యాణ్. సామాన్యులే కాదు.. సినీ ప్రముఖులు సైతం పవన్‌కు అభిమానులే. సెప్టెంబర్ 2 ఆయన పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో శు భాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఆయన అప్‌కమింగ్ సినిమా పోస్టర్లు సందడి చేస్తుండగా.. స్టార్స్ ఆయనకు విషెస్ చెబుతున్నారు. 'దీర్ఘాయుష్మాన్ భవ..' అంటూ చిరంజీవి ఓ అరుదైన ఫొటోతో పవన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చలనచిత్ర రంగంలో అగ్ర నటుడిగా, ప్రజా జీవితంలో జనసేనానిగా, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న కళ్యాణ్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు. ప్రజా సేవలో నువ్వు చూపుతున్న అంకితభావం చిరస్మరణీయం. ప్రజలందరి ఆశీస్సులతో, అభిమానంతో నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు మార్గదర్శకుడిగా నిలవాలని ఆశీర్వదిస్తున్నాను. దీర్ఘాయుష్మాన్ భవ అని చిరంజీవి తమ్ముడిని ఆశీర్వదించారు. మన పవర్ స్టార్, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ అల్లు అర్జున్ విషెస్ తెలిపారు. నాకు పట్టుదల నేర్పించి.. నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన నా గురువుకు జన్మదిన శుభాకాంక్షలు. హ్యాపీ బర్త్‌డే కల్యాణ్ మామ అంటూ సాయి దుర్గ తేజ్ విషెస్ తెలిపారు. మీరు లక్షల మందికి స్ఫూర్తి. నిజమైన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ దర్శకుడు జ్యోతి కృష్ణ అభినందించారు. తాను ఒక యోగి, ఒక త్యాగి, నూటికి ఒక్కడు కాదు.. కోటికి ఒక్కడు. అతను అక్కడి అమ్మాయికి ఇక్కడి అబ్బాయి కాదు, ఎక్కడున్నా నేను మీకోసం అంటూ ముందడుగు వేసే వకీల్ సాబ్. తానే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కల్యాణ్. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు అని పరుచూరి గోపాలకృష్ణ ప్రకటించారు. చరిత్రలో ఒకే ఒక్కడు. కోట్ల మంది గుండెల్లో ఆశాజ్యోతిగా మారిన మహోన్నత వ్యక్తి పవన్ కల్యాణ్. మీ పుట్టుకే ఒక అద్భుతం. హ్యాపీ బర్త్‌డే మై బాస్. మీరు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, ఆనందంగా, మహోన్నతంగా ఉండాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ బండ్ల గణేశ్ శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్‌డే పవన్‌కల్యాణ్ గారు.. మీ నిస్వార్థ స్వభావాన్ని ప్రత్యక్షంగా చూస్తూ పెరిగినందుకు నేను నిజంగా అదృష్టవంతుడిని. మీ ప్రయాణం నాకే కాదు..లక్షల మందికి స్ఫూర్తినిస్తూనే ఉంది.



మీరు మరింత ఉన్నతస్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నా అంటూ రామ్ చరణ్ శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్‌డే మై డియర్ ఫ్రెండ్ పవన్ కల్యాణ్. మీరు చేసే ప్రతి పని మీకు ఆనందాన్ని, విజయాన్ని ఇవ్వాలని వెంకటేశ్ అన్నారు.

# గంజాయి స్మగ్లింగ్ ఆధారంగా ఘాటి

## పుష్పతో పోలుస్తూ నెట్టింట కామెంట్స్



బాహుబలి, అరుంధతి తర్వాత 'ఘాటి'తో మరోసారి తన పవర్ చూపేందుకు అనుష్క సిద్ధమయ్యారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఆమె నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే, ఈ సినిమా ట్ఐలర్ విడుదలైన నాటినుంచి అనుష్క నటనను పుష్పలోని అల్లు అర్జున్ పాత్రతో పోలుస్తూ కొన్ని [illegible] వెలువెడుతున్నాయి. ఈ సినిమాలో అనుష్క గంజాయి స్మగ్లింగ్ చేసే ఘాటి శీలావతిగా కనిపించున్నారు. తాము చేస్తున్న పని తప్పని తెలుసుకొని ఆ నేర వృత్తి నుంచి బయటకొచ్చి.. గంజాయి ముఠాను నడిపించే వ్యవస్థపై తిరుగుబాటు- చేసే పవర్‌ఫుల్ పాత్రగా క్రిష్ దీన్ని తీర్చిదిద్దారు. 'పుష్ప'లోనూ ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో అల్లు అర్జున్ కనిపించిన విషయం తెలిసిందే. తాజా ఇంటర్వ్యూలో అనుష్క ఈ క్రాస్ ఓవర్‌పై స్పందించారు. ఇది చాలా మంచి ఐడియా అని.. అదే జరిగితే ఆడియన్స్‌కు థ్రిల్ ఖాయమన్నారు. క్రిష్ దర్శకత్వంలో మరోసారి నటించడంపై అనుష్క స్పందించారు. వేదం సినిమాలో సరోజ పాత్ర ఇప్పుడు 'ఘాటి'లో శీలావతి.. రెండింటినీ నేను ఎప్పటికీ మర్చిపోలేను. క్రిష్ నన్ను నమ్మి ఇలాంటి అవకాశం ఇవ్వడం గౌరవంగా ఉంది. 2023లో నాకు 'ఘాటి' గురించి చెప్పారు. ఆసక్తిగా అనిపించింది. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్రల్లో ఇదీ ఒకటవుతుందని తెలిపారు. 'పుష్ప', 'ఘాటి'లపై దర్శకుడు క్రిష్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. నేను ఏ సినిమా తీసినా సొసైటీ-పై నిబద్ధతతోనే తీస్తాను. 'పుష్ప' సినిమా ఒక వ్యక్తి స్వాగ్‌ను చూపుతూ తీసిన చిత్రం. అల్లు అర్జున్ అందులో అద్భుతంగా నటించారు. సుకుమార్ దాన్ని గొప్పగా చిత్రీకరించారు. వైల్డ్‌ఫైర్ అనే దాన్ని ప్రపంచానికి చూపించారు. అది ఒకతరహా.. 'ఘాటి' మరో రకమైన చిత్రం. ప్రస్తుతం సమాజంలో గంజాయి వల్ల ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయి. ఈ గంజాయి స్మగ్లింగ్ వెనక చాలా జరుగుతుంది. దీనికి ఎంతోమంది బలైపోతున్నారు. ఈ అంశంపై నేను దీన్ని రూపొందించానని తెలిపారు.

# పూజా హెగ్డే ఇక సర్దేసినట్టేనా..?



బుట్ట బొమ్మ పూజా హెగ్డేకి బ్యాడ్ టైం నడుస్తూనే ఉంది. ముఖ్యంగా అమ్మడు చేస్తున్న ఏ అటెంప్ట్ కూడా వర్క్ అవుట్ అవ్వట్లేదు. సౌత్ లో మొన్నటిదాకా టాప్ హీరోయిన్ గా ఫాం కొనసాగించిన ఈ అమ్మడు ఇప్పుడు ఇక్కడ అవకాశాలు లేక కెరీర్ లో వెనకపడి ఉంది. 2023 లో కిసి కా భాయ్ కిసి కి జాన్ సినిమా చేసింది. సల్మాన్ ఖాన్ సరసన నటించిన అమ్మడు ఆ సినిమాతో సక్సెస్ వస్తుందని ఆశించగా అది కాస్త మిస్ ఫైర్ అయ్యింది. ఇక ఆ షాక్ తో ఏడాది పాటు ఛాన్స్ లు రాలేదు. ఇక ఈ ఇయర్ బాలీవుడ్ లో షాహిద్ కపూర్ తో దేవ సినిమాతో ఆడియన్స్ ముందుకు రాగా అది ఫ్లాప్ అయ్యింది. సూర్యతో రెట్రో మూవీ చేయగా అది కూడా ఆశించిన స్థాయి ఫలితాన్ని అందుకోలేదు. ఇక ఈమధ్యనే సూఅప్ స్టార్ రజనీకాంత్ కూలీ సినిమాలో మోనిక సాంగ్ తో మెస్మరైజ్ చేసింది పూజా హెగ్డే. ఆ సాంగ్ హిట్ అయినా కూడా పూజా హెగ్డేకి పెద్దగా ఉపయోగపడలేదు. తెలుగులో రాధే శ్యాం తర్వాత అమ్మడికి ఛాన్స్ లు రావట్లేదు. గుంటూరు కారం నుంచి ఎగ్జిట్ అవ్వడమే అమ్మడు చేసిన పెద్ద మిస్టేక్ గా మారింది. అప్పటి నుంచి పూజా హెగ్డేకి అవకాశాలు కరువయ్యాయి. తెలుగులో సినిమాలు లేవు కానీ ప్రెజెంట్ కోలీవుడ్ లో ఛాన్స్ లు అందుకుంటుంది పూజా హెగ్డే. ఆల్రెడీ దళపతి విజయ్ చివరి సినిమా జన నాయగన్ లో నటిస్తుంది పూజా హెగ్డే. ఆ సినిమాతో పాటు కాంచన 4లో కూడా ఛాన్స్ అందుకుంది. ఈ రెండు సినిమాలతో మళ్లీ తమిళంలో తన ఫ్యాన్స్ ని అలరించాలని ఫిక్స్ అయ్యింది. ఇదే కాకుండా హిందీలో హై జవాని తో ఇష్క్ హెూనా హై సినిమా చేస్తుంది. వరుణ్ ధావన్ లీడ్ రోల్ లో నటిస్తున్న ఈ సినిమాతో అయినా అక్కడ ఒక సక్సెస్ అందుకోవాలని చూస్తుంది పూజా హెగ్డే. సౌత్ లో ముఖ్యంగా తెలుగులో పూజా బేబ్ కి మంచి ఫాలోయింగ్ ఉంది. అయినా కూడా ఇక్కడ పెద్దగా అవకాశాలు రావట్లేదు. దానికి రీజన్స్ కూడా పెద్దగా ఏం లేవు. పూజా హెగ్డె మరో సూపర్ హిట్ కొడితే కచ్చితంగా తెలుగులో కూడా ఛాన్స్ లు అందుకుంటుంది. ఇప్పటికే యువ హీరోలు పూజా హెగ్డేతో జత కట్టాలని ఆసక్తిగా ఉన్నారట. మరి అది ఎప్పుడు ఎలా కుదురుతుంది అన్నది చూడాలి. కెరీర్ పరంగా కాస్త టఫ్ టైం నడుస్తున్న ఇలాంటి సందర్భంలో పూజా హెగ్డేకి ఒక మంచి సూపర్ హిట్ సినిమా పడాలి. అది సెట్ అయితే మళ్లీ కెరీర్ రైట్ ట్రాక్ లోకి వచ్చేస్తుంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు

### శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ
### అపశృతులకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశం



నిజామాబాద్, సెప్టెంబర్ 02 ( సమయం న్యూస్). ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య, ఇతర అధికారులతో కలిసి ప్రత్యేక బస్సులో కలెక్టర్ మంగళవారం వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని గోదావరి బ్రిడ్జి వరకు గల మార్గాన్ని కలెక్టర్, సీ.పీ నిశితంగా పరిశీలన జరిపారు. అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద భారీ విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మెడ మార్గాన్ని, బ్రిడ్జి వద్ద గోదావరి ప్రవాహాన్ని పరిశీలించారు. యంచ గోదావరి బ్రిడ్జి తో పాటు, ఉమ్మెడ వద్ద భారీ విగ్రహాల నిమజ్జనం కోసం సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, జనరేటర్, అంబులెన్సు, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఏ చిన్న అపశ్రుతి జరగకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. కాగా, నిజామాబాద్ నగరంలో శోభాయాత్ర కొనసాగే దుబ్బా ప్రాంతం నుండి వినాయక బావి వరకు గల ప్రాంతాలను సైతం కలెక్టర్, సీ.పీలు సందర్శించారు. వినాయక బావి వద్ద అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులతో కలిసి నిమ్మజన ఏర్పాట్ల విషయమై కలెక్టర్, సీ.పీ సమాలోచనలు జరిపారు. వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిం చారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్, ఫిషరీస్, రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి ఉమ్మెడ గోదావరికి తరలించాలని సూచించారు. ఈ మేరకు ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అంకిత్, కిరణ్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభి జ్ఞాన్ మాల్వియా, భైంసా డివిజన్ సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మస్తాన్ రావు, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల అధికారులు ఉన్నారు.

# వివిధ పోటీపరీక్షల్లో పాల్గొనే నిరుద్యోగులకు బి సి స్టడీ సర్కిల్ ఉచిత శిక్షణ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ సెప్టెంబర్02( సమయం న్యూస్).:** బీసీ సంక్షేమ శాఖ , బీసీ స్టడి సర్కిల్ ఆద్వర్యం లో గ్రూప్ యు 1,2,3,4, RRB, SSC, బ్యాంకింగ్ ల పై 5 నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ఫిబ్రవరి నుండి జూన్ వరకు ఆరీఆర్బీ ఎస్ఎస్సీ బ్యాంకింగ్ ఉచిత శిక్షణ 100 మందికి ఇవ్వడం జరిగిందనీ, ఈ నెల సెప్టెంబర్ 2025 సంవత్సరంలో గ్రూప్స్ 1,2,3,4 ఆర్ఆర్బి ఎస్ఎస్సి బ్యాంకింగ్ ఐదు నెలల ఉచిత శిక్షణ ఫౌండేషన్ కోర్స్ 100 మంది అభ్యర్థులతో ఈ రోజు నుండి ప్రారంభించడం జరిగినదని, వీరికి ప్రతి నెల 1000 రూపాయల స్టైపాండ్ ఇస్తున్నామని తెలిపారు. 2023 - 24, 2024 - 25 సంవత్సరంలలో దాదాపు 650 మంది శిక్షణ తీసుకోగ 178 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని, అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు మాసపత్రికలు న్యూస్ పేపర్లు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. లైబ్రరీ , స్టడీ హాల్ ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా 250 మంది ప్రతిరోజు విద్యనభ్యసిస్తున్నారని, ప్రతిరోజు ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా 10 am to 5pm రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి అధ్యాపకులు బోధిస్తున్నారని అన్నారు..పోటీ పరీక్షలలో ఎలా చదవాలి? ఏ విధంగా ఉద్యోగం సాధించాలి? మొదలైన అంశాలను తెలియజేయడం,టెలిగ్రామ్ గ్రూప్ ద్వారా 15000 వేల మందికి విద్యా ఉద్యోగ సమాచారం అందించడం , వాట్సాప్ గ్రూప్ ద్వారా 10,000 మందికి విద్య ఉద్యోగ సమాచారం అందించడం, నిపుణులైన అధ్యాపకుల చేత ఉచిత శిక్షణ డైలీ, వారంతపు, పూర్తి పరీక్షలను నిర్వహించడం, విద్యార్థులకు తమపై తమకు నమ్మకం పట్టుదల క్రమశిక్షణ తీవ్ర తపన కచ్చితంగా ఉద్యోగం సాధించే విధంగా వీలైనాన్ని ఎక్కువగా నమూనా పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ ఐదు నెలల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శిక్షణా పూర్తి చేసుకొని ఉద్యోగాలు సాధించిన వారిని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి రాజలింగు, డైరెక్టర్, రిటైర్డ్ ప్రొఫెసర్, విజయబాబు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులను అధిగమించేందుకు శాశ్వత పరిష్కార నికి ప్రభుత్వానికి నివేదన



**సంగారెడ్డి సెప్టెంబర్ 02( సమయం న్యూస్).:** భవిష్యత్తులో జిల్లాలో భారీ విపత్తులను అధిగమించే విధంగా శాశ్వత పరిష్కారం దిశగా నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం చేగుంట మండల కేంద్రంలో అనంతసాగర్ గ్రామంలో వర్షాల తాకిడికి దెబ్బతిన్న ఇండ్లను, ఇబ్రహీంపూర్ లో రోడ్డు మ- రమ్మత్తులకు గురైన దానిని సంబంధిత రెవెన్యూ, పంచాయతీరాజ్, హౌసింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు వరదల వలన అపార నష్టం వాటిల్లిన మేరకు క్షేత్రస్థాయిలో నష్ట అంచనాలు జరుగుతున్నాయన్నారు హవేలీ ఘన్పూర్, శంకరంపేట, రామాయంపేట, చేగుంట పెద్ద మండలాల్లో పెద్ద ఎత్తున వరద నష్టం వలన కల్వర్టులు కాజ్వే వేలు, రోడ్లు కోతలకు గురైనవని వివరించారు. తాత్కాలిక మరమ్మతులు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లాలో పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు 1000 ఇల్లు , పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లు, చాలా చోట్ల ఉన్నాయని అంచనాల ప్రకారం నష్టపరిహారం అందిస్తామని వివరించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సెప్టెంబర్ నెలలో కూడా భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు అప్రమత్తంగా ఉంటూ వర్షాలు వరదలు వలన వాగులు వంతెనలు వరద ఉధృతితో ప్రమాదకరస్థాయితో ప్రవహిస్తాయని దాటే ప్రయత్నం చేయకూడదని స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలందరూ బాధ్యతగా వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారిస్తూ నీరు నిలవ లేకుండా చూసుకోవాలనిడెంగ్యూ మలేరియా చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు సోకకుండా ఉంటాయని చెప్పారు. జిల్లాలో వారం రోజులపాటు ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమ నిర్వహిస్తున్నామని పంచాయతీ సెక్రెటరీ ఆశలు ఏఎన్ఎం ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహిస్తూ ఎవరికైనా జ్వరాలు ఉంటే చికిత్సల నిమిత్తం పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ప్రజలందరూ స్వీయ నియంత్రణ పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, హౌసింగ్ అధికారులు

# నేడుమహబూబ్ నగర్ ,కొత్తగూడెం జిల్లాలో సి ఎం రేవంత్ రెడ్డి పర్యటన

**హైదరాబాద్ సెప్టెంబర్02.:** రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్రెడ్డి బుధవారం మహబూబ్ నగర్ కొత్తగూడెం జిల్లాలో పర్యటించి ఇందిరమ్మ గృహాలు ఫార్మా కంపెనీ ప్రారంభించనున్నారు. మహబూబ్ నగర్ జిల్లా ముసాపేట మండలం లో కాన్జెంట్ ఫార్మా కంపెనీ కి శంకుస్థాపన చేయనున్నారు. కొత్తగూడెం జిల్లా లోని చంద్రుగొండ మండలంలో ఇందిరమ్మ గృహాలను ప్రారంభించి బహిరంగ సభ లో పాల్గొంటారు.

ముఖ్యమంత్ర వెంట ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు డిప్యూటీ సి ఎం భట్టి విక్రమార్క మల్లు. శాసన సభ సభ్యులు ఏం ఎల్ సి లో కార్పొరేషన్ చైర్మెన్ లు జిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్న నున్నారు.

# జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శక్తి సదన్ లో 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**సంగారెడ్డి సెప్టెంబర్2( సమయం న్యూస్) :** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా బీరం గూడలోని శక్తి సదన్ లో నిర్వహించబడింది. ఈ సందర్భంగా శ్రీమతి సౌజన్య సెక్రటరి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి శక్తి సదన్ను సందర్శించారు. భవిష్యత్తులో సక్రమమైన మార్గంలో ముందుకు సాగేందుకు వారికి అవసరమైన చట్టపరమైన సహాయం, మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా సౌజన్య మాట్లాడుతూ, మహిళలు బాలికలు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, నైపుణ్యాలు, వృత్తి అభివృద్ధి ద్వారా సమాజంలో తమ స్థానం సంపాదించుకోవాలి. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సలహాలు, రక్షణ పథకాల సమాచారం అందుబాటులో ఉంది. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, శక్తి సదన్ హెూమ్ ఇన్చార్జ్ సుజాత,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖాధికారి ( డి ఈ ఓ) గా డి బోజన్న



**నిర్మల్ సెప్టెంబర్2( సమయం న్యూస్). :** జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డి. భోజన్న, మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన డిఈఓ కు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన విద్యాశాఖ అధికారిగా తన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలని, జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో డిఈఓ తో పాటు విద్యాశాఖ అధికారులు ఉన్నారు.

# గిరిజన సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాల

### లోవల్ బాడీ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ సెప్టెంబర్02( సమయం న్యూస్).:** గిరిజనులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేలా అధికారులు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. మంగళవారం పట్టణంలోని టీఎన్జీవో హాల్ లో ఆధికర్మయోగి పథకం పరిధిలో మూడు రోజులపాటు జరిగే బ్లాక్ మాస్టర్ శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా సంక్షేమ పథకాల లబ్ది చేకూరేలా అధికారులు కృషి చేయాలనీ ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు గిరిజనులకు అందినప్పుడే ఆర్థిక, సామాజిక ప్రగతి సాధ్యం అవుతుందన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ, సిపిఓ జీవరత్నం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శిక్షణ పూర్తిచేసుకున్న సర్వేయర్ల కు ధృవీకరణ పత్రాలు పంపిణీ



**జనగాం సెప్టెంబర్02( సమయం న్యూస్).:** శిక్షణ పూర్తిచేసుకున్న 48 మంది సర్వేయర్లకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ హాల్ లో సర్వేయర్ గా శిక్షణ పొంది అర్హత సాధించిన సర్వేయర్లకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో ధ్రువీకరణ పత్రాలు అదనపు కలెక్టర్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... శిక్షణ పొందిన సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, సర్వే శాఖ ఎడి మన్యం కొండ , సర్వేయర్లు పాల్గొన్నారు.

# త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయండి

**కుడా వైస్ చైర్మన్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**కాకతీయ మ్యూజికల్ గార్డెన్ లో పనుల పురోగతి పరిశీలన**



**వరంగల్ సెప్టెంబర్ 02( సమయం న్యూస్).** త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కుడా వైస్ చైర్మన్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకతీయ మ్యూజికల్ గార్డెన్ (కే ఎం జీ)లో కుడా నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయి లో సందర్శించి అధికారులను అడిగి తెలుసుకోని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఫౌంటెన్ గ్రీనరీ లైటింగ్ పాత్ వే పనులు పురోభివృద్ధి లో ఉన్నాయని పనులలో జాప్యం లేకుండా వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి ఈఈ భీమ్ రావు పాల్గొన్నారు.

# 100% ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి కావాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మొక్కల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి**

**ఇందిరమ్మ ఇండ్ల, వన మహోత్సవం కార్యక్రమం పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, సెప్టెంబర్-02:( సమయం న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కంటే ముందుగానే జిల్లాల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ 100% పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల, వన మహోత్సవం కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి క్రింద జిల్లాలో ఇప్పటి వరకు 4031 ఇండ్ల మార్కింగ్, 1892 ఇండ్ల బేస్మెంట్,414 ఇండ్లు స్లాబ్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయిందని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన 1579 ఇందిరమ్మ ఇండ్లు మార్కింగ్ పెండింగ్ లో ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ రావడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% మార్కింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్కింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకునేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్దిదారులకు పెట్టుబడి సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని, ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని అన్నారు. వన మహోత్సవం క్రింద నాటిన ప్రతి మొక్కకు సహాయార్థం కర్ర, ట్రీ గార్డ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కల జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని అన్నారు. వర్షాల తర్వాత సీజనల్ వ్యాధుల వ్యాప్తి అధికం అవుతుందని, మండల పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండటానికి వీలు లేదని అన్నారు. ఈ సమావేశంలో పీడి హౌసింగ్ రాజేశ్వర్ రావు, జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల కారణంగా దెబ్బతిన్న పనులు, పంటల పై ప్రతిపాదనలు సిద్ధం చేయండి.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాల పల్లి సెప్టెంబర్02( సమయం న్యూస్).:** ప్రకృతి విపత్తుల కారణంగా దెబ్బతిన్న పనులకు, పంటలకు ప్రతిపాదనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం ప్రతిపాదనలు తయారు చేయు అంశంపై రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్, వైద్య, విద్యా, ఆర్ అండ్ బి, మహిళా సంక్షేమ, తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ప్రకృతి విపత్తుల నిర్వహణలో భాగంగా దెబ్బతిన్న పనులు మరమ్మతులు, పరిహారాన్ని అందుచేయుటకు ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు. పారదర్శకంగా, వేగవంతంగా సహాయం చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిధుల వినియోగంపై సమయానుకూలంగా నివేదికలు సమర్పించాల్సిందిగా సూచించారు. అదేవిధంగా విపత్తు సమయంలో తక్షణ సహాయ చర్యలు, పునరావాస కార్యక్రమాలపై ప్రణాళికాబద్ధంగా పని చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం సాజవుగా నిర్వహించేలా అధికారులు అన్ని ఏర్పాటు పూర్తిచేయండి.




**సూర్యాపేట సెంప్టెంబర్02( సమయం న్యూస్).:** ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం ఇవ్వకుండా వినాయక నిమజ్జనాన్ని సజావుగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. వినాయక నిమజ్జనం పై మంగళవారం ఆయన జిల్లా ,డివిజన్ అధికారులతో వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిమజ్జ నం జరిగే సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ ప్రాంతాలలో ఆర్డీవోల కార్యాచరణ ప్రణాళికలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అన్నిచోట్ల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఎవరూ నీళ్లలో పడిపోకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని,గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, అవసరమైనంత వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని, హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్కులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ,కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అంబులెన్స్, ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేయాలన్నారు.

సూర్యాపేటలోని సద్దుల చెరువు, రత్నాపురం, కోదాడలో పెద్ద చెరువు, హుజూర్ నగర్ లో మఠంపల్లి, చింతలపాలెం ఘాటు, నేరేడుచర్ల, పాలకీడు ,ఘాట్ల వద్ద నిమజ్జనం జరిగే అవకాశం ఉందని ,ఈ నెల 4, 5, 6వ తేదీలలో నిమజ్జనానికి వినాయక విగ్రహాలు వస్తాయని ఆర్డీవోలు జిల్లా కలెక్టర్ కు వివరించగా, స్పష్టమైన తేదీలను సంబంధిత ఆర్గనైజేషన్ల ద్వారా సేకరించి దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశృతి చోటు చేసుకోకుండా ఆయా శాఖలు వారికి సంబంధించిన విధులు జాగ్రత్తగా నిర్వహించాలని, ముఖ్యంగా పోలీస్ బందోబస్తు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్, ఫిషరీస్, విద్యుత్ తదితర శాఖలు ముందే క్షేత్రస్థాయిలో పర్యటించి రూట్ మ్యాప్లు రూపొందించి దాని ప్రకారం చర్య తీసుకోవాలన్నారు. నిమజ్జనం జరిగే అన్ని చోట్ల హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడమే కాకుండా, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అన్ని శాఖలు వారికి సంబంధించి ఒక ప్రతినిధిని కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేయాలన్నారు. బారికేడింగ్ ,లైటింగ్ విషయంలో రాజీ పడవద్దని, ఈరోజు సాయంత్రం లోగా రూట్ మ్యాప్ తయారుచేసి తనకు సమర్పించాలని ఆదేశించారు. నిమజ్జనం చేసే రోజు ట్రాఫిక్ దారి మళ్లింపు పై ప్రజలకు ముందే అవగాహన కల్పించేందుకు ప్రెస్ నోట్ జారీ చేయాలని, అలాగే నిమజ్జనం రోజున బెల్ట్ షాపులు మూసివేయాలని, మద్యం అమ్మకాలు నిలిపోవేయలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో పోలీసు అధికారులు బందోబస్తు తో పాటు, నిమజ్జనం సాఫీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రహదారులపై పెద్ద , పెద్ద గుంతలను పూడ్చివేయాలని, వినాయకులు వచ్చే దారి నిమజ్జనం అయిపోయిన తర్వాత తిరిగి వెళ్లే దారులు స్పష్టంగా ఉండేలా చూడాలని, గజ ఈతగాళ్లు ఉదయం విధులలోకి రిపోర్ట్ చేసినప్పటినుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు అక్కడే ఉండాలన్నారు. వినాయక విగ్రహాలను తరలించేవాహనాల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనం చేసే రోజు డ్రైడే నోటిఫికేషన్ ఇస్తామని తెలిపారు . సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ ఆర్డీఓలు, వైద్య ఆరోగ్య, మత్స్య, విద్యుత్, తదితర శాఖల అధికారులు మాట్లాడారూ

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

- ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్




**హనుమకొండ సెప్టెంబర్ 02( సమయం న్యూస్).:** వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఓపి, గర్భిణీలు, బాలింతలకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సరిపోల్చి చూసిన అనంతరం రికార్డులలో సమగ్ర వివరాలు నమోదు చేయకపోవడంపై సిబ్బందిని కలెక్టర్ మందలించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను సందర్శించి వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆరా తీయగా తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు ల్యాబ్ టెక్నీషియన్ డిప్యూటేషన్ పై పంపించినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కలెక్టర్ కు తెలియజేశారు. పేషెంట్స్ కు వైద్య పరీక్షలను ఎలా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అడగగా వారంలో రెండు రోజులపాటు ( సోమ, శుక్రవారాలు) స్టాఫ్ నర్స్ ద్వారా రక్త నమూనాలను సేకరించి వాటిని తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు పంపిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివరణ ఇచ్చారు. అదేవిధంగా వడ్డేపల్లిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులు పూర్తి చేయడానికి ఇంకెంత సమయం పడుతుందని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, వడ్డేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారి డాక్టర్ మాలిక, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నానో యూరియా పై అవగాహన కల్పించండి.

**అవగాహన పోస్టర్ ను విడుదల**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాల పల్లి సెప్టెంబర్02( సమయం న్యూస్):** పంటలకు నానో యూరియా వాడకంపై రైతులు అవగాహన కలిగి వుండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయంలోని తన ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, ఫెర్టిలైజర్ షాపుల యజమానులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు. జిల్లాలో రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించాలని గ్రామ స్థాయి నుండి ఫెర్టిలిజర్ షాపుల యజమానులు రైతులకు నానో యూరియా వాడకం పై అవగాహన కల్పించాలని తెలిపారు. నానో యూరియా వాడకం వల్ల రైతులకు దిగుబడితో పాటు లాభం చేకూరుతుందని తెలిపారు. జిల్లాలో యూరియా సరఫరా జరుగుతుందని, ఇక ముందు రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు సైతం రైతులకు సైంటిస్టులతో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబు రావు, వ్యవసాయశాఖ అధికారులు, ఫెర్టిలైజర్ షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.500 కోట్లతో సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు సుందరీకరణ

**పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్.**

**సుందరీకరణ పనులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన హెచ్ఎండిఏ అధికారులు.**

**ఏడాదిలోపు పనులు పూర్తిచేయాలని నిర్ణయం.**

**మహబూబ్ సాగర్ సుందరీకరణ పనులకు**

**త్వరలో ముఖ్యమంత్రితో శంకుస్థాపన: నిర్మల జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్.**

**సంగారెడ్డి సెప్టెంబర్02( సమయం న్యూస్).:** సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు సుందరి కరణ పనులను 500 కోట్లతో చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టర్ ఛాంబర్ లో టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, లతో కలిసి మహబూబ్ సాగర్ చెరువు సుందరీకరణ పనులపై హెచ్ఎండిఏ, మున్సిపల్ నీటిపారుదల శాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రూ . 500 కోట్లతో మెహబూబ్ సాగర్ చెరువును అభివృద్ధి చేసేందుకు ప్రాజెక్టును రూపకల్పన చేసినట్లు కలెక్టర్కు హెచ్ఎండి అధికారులు వివరించారు. . పట్టణంలో నుండి వచ్చే డ్రైనేజీ వాటర్ నేరుగా మహబూబ్ సాగర్ చెరువులోకి కలవకుండా రానున్న 25 సంవత్సరాలకు సరిపోయేలా 23.5 %ఎశ్రీ౦%ట్రీట్మెంట్ ప్లాంట్ ను ఏర్పాటు చేసేలా డిజైన్ సిద్ధం చేసినట్లు కలెక్టర్కు హెచ్ఎండి అధికారులు వివరించారు. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు . మహబూబ్ సాగర్ చెరువును టూరిజం, రిక్రియేషన్ సెంటర్ గా తీర్చిదిద్దాలన్నారు. హైవే నుండి ఐఐటి పక్కనుండి మహబూబ్ సాగర్ చెరువు వరకు 100 ఫీట్ల లింక్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కలెక్టర్కు నిర్మలా జగ్గారెడ్డి వివరించారు. ప్రాజెక్టు రెండో దశలో 265 కోట్లతో డిసిల్టింగ్ చేసేలా ప్రణాళిక ఉందని హెచ్ఎండి అధికారులు తెలిపారు. ఉన్న సోమేశ్వరాలయం ను అభివృద్ధి చేయనున్నట్లు మెహబూబ్ సాగర్ కట్ట వెడల్పు సైక్లింగ్ ట్రాక్ రెండు లైన్ల బిటి రోడ్డు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. చెరువు మధ్యలో రూ.20 కోట్లతో భారీ శివుడి విగ్రహం ఏర్పాటు కట్ట నుండి విగ్రహం వరకు కేబుల్ బ్రిడ్జి ఏర్పాటు చేయనున్నట్లు చెరువు మధ్యలో వాచ్ టవర్ ను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మహబూబ్ సాగర్ చెరువు సమీపంలో ఉన్న సంగమేశ్వర ఆలయం ను రూ.9 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. సుందరీకరణలో భాగంగా రెండో దశ పనులలో చెరువులో ఐలాండ్ లు, వాటర్ థీమ్ పార్క్, బోటింగ్ డెక్ ల ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. రూ.9 కోట్ల తో బతుకమ్మ ఘాట్, చిల్డ్రన్ ప్లే ఏరియా ఏర్పాటుకు ప్రాజెక్టులు రూపకల్పన చేసినట్టు అధికారులు వివరించారు. వికలాంగులు వయోవృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉండేలా చూడాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.